ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
గురువారం 18, జులై 2024 16 పేజీలు



# గోదావరి ఉరకలు...!

భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

నేటి ఉదయం 25

అడుగులు దాటే ఛాన్స్

తాలిపేరు ప్రాజెక్టులో 20 గేట్లు ఎత్తివేత

70 వేల క్యూసెక్కుల వరద నీరు విడుదల

ఏజెన్సీలో విస్తారంగా కురుస్తున్న వానలు

2వ పేజీలో...

# గడ్చిరోలి జిల్లాలో.. ఎదురు కాల్పులు

## 12 మంది మావోయిస్టులు మృతి



ఆటోమెటిక్ ఆయుధాలు స్వాధీనం

ఎస్సై మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

ఘరవండి పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా ఘరవండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 12-15 మంది నక్సల్స్ క్యాంపింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు సమీపంలో డై ఎస్పీ ఆప్స్ నేతృత్వంలో 7 సీ60 పార్టీలు శోధన ఆపరేషన్ చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన కాల్పులు, సాయంత్రం 6 గంటలకు పైగా అడపాదడపా కొనసాగాయి.

2 లో..



కాల్పుల్లో గాయపడ్డ జవాన్

# మణుగూరుకు జలశోభ..!

కనువిందుగా రథంగుట్ట జలపాతాలు

ఆకట్టుకుంటున్న వెన్నల వాటర్‌పాల్స్



16లో...




# నేటి నుండి డిఎస్సీ పరీక్షలు

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

9లో...







# పేట రాజకీయాల్లో పెనుమార్పులు

టిడిపిలోకి మాజీ ఎంఎల్ఏ

బిఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులతో సమాలోచనలు

నాలుగేళ్ల ముందునుంచే పర్యటనలు

కాంగ్రెస్ హామీలపై పోరుకు ప్రణాళికలు

వేగంగా మారుతున్న సమీకరణలు

16వ పేజీలో...









# గోదావరి ఉరకలు ...!

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. భద్రాచలం వద్ద క్రమేపీ గోదావరి పెరుగుతోంది. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు 13.7 అడుగులు ఉన్న గోదావరి, అది క్రమేపీ పెరుగుతూ వచ్చి రాత్రి 8 గంటలకు 18.9 అడుగులకు చేరుకుంది. ఇది మరింత పెరిగి గురువారం ఉదయానికి 25 అడుగులు దాటే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. అయితే అనంతరం గోదావరి పెరుగుతుందా ..? తగ్గుతుందా ...? అన్నది కురుస్తున్న వర్షాలను బట్టి ఆధారపడి ఉంది. భద్రాచలం ఏజెన్సీకు ఎగువ భాగాన ఉన్న ఇంద్రావతి ఓ వైపు పొంగి పొర్లడం, మరోవైపు తాలిపేరులోకి భారీగా వరద నీరు చేరుకోవడంతో గోదావరి ఉరకలు పెడుతోంది. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి బుధవారం వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో ప్రాజెక్టు అధికారులు ఉన్న 25 గేట్లలో 20 గేట్లు రెండు అడుగుల మేర పైకెత్తి 70,750 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచి పెట్టారు. దీంతో భద్రాచలం వద్ద గోదావరి ఒక్కసారిగా పెరిగింది. వర్షాలు ఏజెన్సీను గత రెండు వారాలుగా వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో పలు చోట్ల వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దుమ్ముగూడెం మండలం గుబ్బలమంగి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది. ప్రాజెక్టుకు ఎగువ భాగంలో ఛత్తీస్‌ఘడ్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దిగువ భాగంలోకి వరద నీరు రావడంతో గుబ్బలమంగిపై అలుగు పారుతుంది. మండలంలోని పలు చోట్ల భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తుఫాన్ ప్రమాదం పొంచి ఉందన్న వాతావరణం కేంద్రహెచ్చరికలతో ఏజెన్సీకు వరద ముప్పు పొంచి ఉంది. గోదావరి మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం కావాలని అధికారులు సైతం సూచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో జాలర్లు చేపలవేటకు వెళ్లవద్దని పశువులను గోదావరి దాటించవద్దని, ఆయా ప్రాంతాల్లో అధికారులు స్థానికులకు తగు సూచనలు, సలహాలను అందజేస్తున్నారు. వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ స్థంబాలను ముట్టుకోరాదని, విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా .. గోదావరి క్రమేపీ పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఆయా మండలాల సెక్టోరియల్, జోనల్ అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. కావాల్సి న నిత్యవసర వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇప్పటికే మండల అధికారులకు తెలియజేయడం జరిగింది. భద్రాచలం వద్ద కూడా గోదావరి కరకట్ట స్లూయిస్‌లను పటిష్టం చేయడంతో పాటు ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచి మోటార్లను కూడా అందుబాటులో ఉంచుకుని ఎటువంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు స్థానిక అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగింది. ఏదేమైనా జూలై చివరి వారం ఆగష్టు నెల గడిస్తే కానీ ఈ వరద బాధలు ఏజెన్సీకు తప్పేలా లేదు.



# గడ్చిరోలి జిల్లాలో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ప్రాంతంలో సోదాల్లో ఇప్పటివరకు 12 మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. 3 ఏకే47, 2 ఐఎన్ఎస్ఏఎస్, 1 కార్బైన్, 1 ఎస్ఎల్ఆర్ సహా 7 ఆటోమేటిక్ ఆయుధాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల్లో తిప్పగఢ్ దళం ఇంచార్జి డివిసిఎం లక్ష్మణ్ అత్రం అలియాస్ విశాల్ అత్రం ఒకరిగా గుర్తించారు. మావోయిస్టుల గుర్తింపు, ప్రాంతంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో సీ-60 పార్టీకు చెందిన ఒక ఎస్సై, మరో ఇద్దరు జవాన్‌లకు గాయాలయ్యాయి. గాయపడిన జవాన్లను హుటాహుటిన కాంకేర్ జిల్లా బ్యాండ్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి అక్కడ నుంచి హెలికాఫ్టర్ ద్వారా గడ్చిరోలి తరలించి వైద్య చికిత్సలు అందించారు. ఎదురుకాల్పులు జరిపి తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# సత్ప్రవర్తన విద్యార్థులను విజేతలుగా నిలుపుతుంది

**-డీఎస్పీ శ్రీధర్ రెడ్డి**

మునగాల ప్రభాతవార్త:

సత్ ప్రవర్తన విద్యార్థులను విజేతలుగా నిలుపుతుందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆకుపాముల ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అవగాహన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో కీలక దశ అయిన ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని, అలాంటి విద్యార్థులు తమ జీవితంలో విజేతలుగా నిలబడతారని అన్నారు. విద్యార్థులు సరదా కోసమో ఉత్సాహం కోసం దురలవాట్లు బారిన పడే అవకాశం ఉందని, అలాంటి వాటి పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి తప్ప ఆడంబరాలు కోసం విలాసాలకు అలవాటు చేయవద్దని సూచించారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్ల వల్ల విద్యార్థులు ఎక్కువగా చెడు మార్గం పడుతున్నారని, విద్యార్థులకు మొబైల్ ఫోన్ వినియోగం అవసరమైన వరకు అనుమతించాలన్నారు. విద్యార్థులకు వారి అవసరాలకు తగిన డబ్బు మాత్రమే అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు



ఎక్కువగా ఉంటున్నారని, దీనివల్ల విద్యార్థులు చదువే కాక జీవితాలు కూడా నాశనం అవుతాయన్నారు. గంజాయి, డ్రగ్స్ రవాణా, అమ్మకాలు, వినియోగం పై రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. కాలేజ్ యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలన్నారు. విద్యార్థులకు పోలీస్ శాఖ, రవాణా శాఖ నిబంధనలు తెలియపరచి వాటిని పాటించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, ప్రిన్సిపాల్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపాల్ జీవీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ సంబురాల్లో పాల్గొనాలి

నడిగూడెం,జూలై17, ప్రభాతవార్త :

ప్రభుత్వం రూ.2లక్షలు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో నేడు రైతు వేదికల వద్ద నిర్వహించే సంబురాల్లో లబ్దిదారులంతా పాల్గొని విజయ వంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి తెలిపారు. నేడు లక్ష రూపాయలలోపు రుణాలు మాఫీ కాను న్నందున లబ్దిదారులతో రైతు వేదికల వద్ద సంబురాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. బ్యాంకుల ప్రతినిధులు, మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు ఈ సంబురాల్లో పాల్గొంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసిందని అన్నారు. సంబురాల సందర్భంగా స్వీట్ల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

నడిగూడెం,జూలై17, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలు బుధవారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి విష్ణు ఆలయాలను భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొని తొలి ఏకాదశి ప్రాధాన్యతను తెలుసుకున్నారు. విష్ణుమూర్తి, లక్ష్మీదేవిలను పూజించారు. పేల పిండి ప్రసాదాన్ని స్వీకరించారు. ఇండ్లలో ప్రత్యేక పూజలు చేపట్టి ఉపవాస దీక్షను ఆచరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో విష్ణు ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# రుణమాఫీ జీవోను సవరించాలి

నడిగూడెం,జూలై17, ప్రభాతవార్త :

ప్రభుత్వం జారీ చేసిన జీవో 567 ప్రకారం రైతుల రుణమాఫీకు సంబంధించి నిబంధనల్లో పలు అంశాలను సవరించి రూ.2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ది జరిగేలా చూడాలని తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ .. రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్న వారందరిని ఒకే కుటుంబంగా పరిగణించి కుటుంబంలో ఒకే వ్యక్తికి రుణమాఫీ వర్తింప జేయడంతో కుటుంబంతో విడి పడిన వారికి రుణమాఫీ వర్తించదని అన్నారు. ఆధార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, రేషన్‌కార్డు, ఒకటిగా ఉన్న వారికే వర్తింపజేశారని అన్నారు. ఆధార్‌కార్డు లేని వారు .. పాస్‌బుక్, రేషన్‌కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయని అన్నారు. రైతు మిత్ర గ్రూప్ కౌలు దారులకు ఇచ్చిన లోన్ ఎలిజిబులిటీ కార్డ్ ఉన్నా వారికి రుణమాఫీ వర్తించదని అన్నారు. దీంతో దళితులు, గిరిజనులు సన్న,చిన్నకారు రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. గతంలో కరువులు, వరదలతో నష్టపోయిన రైతులకు బ్యాంకు రుణాలు వాయిదాలపై రీషెడ్యూల్ చేశారని అన్నారు. దీనికి రుణమాఫీ వర్తించదని అన్నారు. ఎంతోమంది రైతులకు రూ.2లక్షలకు పైగా బాకీలు ఉండడంతో గతంలో ప్రకటించిన రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదని అన్నారు. ప్రభుత్వం ఆలోచించి జీవోను సవరించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వీరాంజనేయులు కోరారు.

# చిన్నారుల సంఖ్య పెంచేందుకు స్పెషల్ డ్రైవ్

మునగాల ప్రభాతవార్త:

అంగన్వాడీలో చిరునారుల సంఖ్యను పెంచే విధంగా మండల పరిధిలో నరసింహులగూడెం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఎం.సృజనారాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య (ఈసీసీ)పై ప్రత్యేకంగా శిక్షణ అందించారు. శిక్షణ పొందిన తాము పిల్లలకు ఆటపాటలు, కథలతో పాటు, సంభాషణ నైపుణ్యాలు నేర్పిస్తున్నామని అన్నారు. చిన్నారుల సంఖ్యను పెంచేందుకు అంగన్వాడీ బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్య, బోధనా పద్ధతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మొహర్రం వేడుకలు

నడిగూడెం,జూలై17, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టు పక్కల గ్రామాల గ్రామాల్లో బుధవారం మొహరం పర్వదిన వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా అందరూ వేడుకల్లో పాల్గొన్నారు. నడిగూడెంలో పీర్లను ఏర్పాటు చేసిన స్థలంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి పీర్లను ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ముస్లింలు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కానుకలను సమర్పించారు.



మత సామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా మొహరం వేడుకలు జరుపుకున్నారు. మహ్మద్ ప్రవక్త మనువడు ఇమామ్‌హుస్సేన్ చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఇస్లామియా సంవత్సరం మొహరంతోనే ప్రారంభమైంది. మండలంలోని రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, కాగితరామ చంద్రాపురం, తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో పిల్లలు, పెద్దలు అందరూ మొహరం వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు నాయకులు మొహరం శుభాకాంక్షలు తెలిపారు.

# పేదింటిలో వెల్లువిరిసిన ప్రతిభ

**అనంతగిరి ప్రభాతవార్త:** గొండ్రియాల గ్రామంలో ఓ పేదింటి విద్యార్థి గొర్రెపాటి వినోద్ 26 ఒక్కసారి గ్రూప్ 1 రగ్రూప్ 4 రెండిటిలో ఉత్తర్ణియత సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ తన తండ్రి చనిపోయినప్పటి నుండి కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ తన చెల్లికి పెళ్లి చేసి ఒక వైపు చదువుకుంటు నేడు ఈ విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

# సామ్యాతండాలో అనుమానాస్పదంగా వృద్ధురాలి మృతి

## కన్నకొడుకే కాలయముడు...?

*కారేపల్లి, జూలై 17,, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం సామ్యాతండాలో వృద్ధురాలి శరీరం గాయాలతో అనుమానస్పదంగా మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెల్పిన వివరాలు ప్రకారం... సామ్యాతండాకు చెందిన గుగులోతు సక్రి (65) కూలీ పనులకు వెలుతుంది. భర్త గుగులోత్ సామ్యా విశ్రాంత సింగరేణి కార్మికుడు కొంత కాలం క్రితం మృతి చెందాడు. వీరికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. వీరికి వావాహాలు కావటంతో వారు వేరుగా ఉంటుండగా వృద్ధురాలు సక్రి ఒంటరిగా ఫించన్ పైకం, కూలీ పైకంతో జీవిస్తుంది. ఈ క్రమంలో మొహరం పండుగకు సంబంధించి మొక్కులు తీర్చుకోవాలని తల్లి సక్రికి బిడ్డలు ఫోన్ చేస్తున్నారు. ఫోన్ రింగ్ అవుతున్నా



ఎంతకి ఎత్తకపోవటంతో కుమార్తెలు పక్కనే ఉంటున్న వారికి ఫోన్ చేసి సక్రి గురించి వాకబు చేశారు. దీంతో చుట్టు పక్కల వారు సక్రి ఇంటికి వచ్చి చూడగా వృద్ధురాలు ముఖంపై తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో మంచంపై పడి ఉంది. ఈ విషయాన్ని వృద్ధురాలి కుటుంబ సభ్యలకు తెల్పటంతో వారు పోలీసులకు కబురు చేశారు. సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకోని విచారిస్తున్నారు. వృద్ధురాలిని హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. కాగా ఈ హత్యలో కన్న కొడుకే కాలయముడై ప్రాణాలు తీసినట్టు తెలుస్తోంది. మృతురాలి పెద్ద కొడుకు గుగులోత్ భీముడు హైదరాబాదు నుండి తల్లి వద్దకు వచ్చి తల్లిని ఫించన్ పైసలు అడగడంతో ఆమె నిరాకరించినందున ఎడమ చేవిపై కర్రతో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై సక్రి చనిపోయినట్లుగా భావిస్తున్నారు. సంఘటనకు సంబందించి ప్రాథమిక విచారణలో అనుమానాస్పద వ్యక్తిగా భావించి మృతురాలి పెద్ద కొడుకును కారేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కాగా పోలీసులు విచారణలో నిజాలు నిగ్గ తేలే అవకాశం ఉంది.

# నేరాలు-దారుణాలు

## రైలునుండి జారిపడి వ్యక్తి మృతి

*మధిర,జూలై17ప్రభాతవార్త*



రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారి పడి ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం ఎర్రుపాలెం-తొండలగోపవరం రైల్వేస్టేషన్ల మద్య జరిగింది. జిఆర్‌పి హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన మేరకు మృతుడు 35ఏళ్ళ వయస్సు కలిగి ఉంటాడని, నీలంరంగు జీన్స్ ఫ్యాంటు,ఆకుపచ్చని టీషర్టు ధరించి మెడలో శిలువ కలిగిన పూసలదారంతో ఉన్నట్లు సంఘటన స్థలంలో గుర్తించినట్లు తెలిపారు. మృతుని వద్ద ఎటువంటి గుర్తింపు ఆధారాలు లభించలేదన్నారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఖమ్మంలోని ప్రభుత్వ మార్చురీకి తరలించి భద్రపరిచినట్లు తెలిపారు. పై ఫోటోలో గల వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లైతే ఫోన్‌నెం.8712658589, 8712658607లను సంప్రదించాలని కోరారు. ఈకేసును ఖమ్మం జిఆర్‌పి ఎస్ఐభాస్కర్‌రావు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు జరిగే ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి



*సారపాక, ప్రభాతవార్త :*

పోడు భూములకు హక్కు పత్రాలు, త్రిఫేజ్ విద్యుత్, సాగునీటి బోర్లు సాధనకు గురువారం నిర్వహించే ఛలో కలెక్టరేట్‌కు పోడు భూముల రైతులు కదలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం గిరిజన గోపాలపురం గ్రామం వెళ్ళి వ్యక్తిగత ధరఖాస్తు ఇస్తూ గ్రామాలలో గ్రూప్ మీటింగ్‌లు పెట్టి జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాండవుల రామనాథం, పెద్దిరాజు, తాటిరాము, సర్ప భద్రమ్మ, తాటి కల్పన, ఆశ, సర్ప వీరస్వామి, కణితి సింగయ్య, బండ జానీ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారుల వేధింపులు ఆపాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

జిల్లా వ్యాప్తంగా పోడు సాగుచేసుకుంటున్న రైతులపై ఫారెస్టు అధికారుల వేధింపులు నిలుపుదల చేయాలని సీపీయం అనుబంధం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న సాగుదారులను భూములు దున్నుతుంటే ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్నారని వారి వేధింపులు నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. పోడు సాగుదారులకు, వలస ఆదివాసీలకు హక్కుపత్రాలు మంజూరు చేయాలని ఆదివాసీ గ్రామాలకు రహదారి, మంచినీటి, విద్య, వైద్యం, విద్యుత్ సౌకర్యాలు కల్పించారు. గురువారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మడకం విజయలక్ష్మి, కుర్సం కొండమ్మ, వర్స చిన్నయ్య, సోడి ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మనోజ్‌రెడ్డి

*చిల్ప్వూరు, జూలై 17 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును మర్యాదపూర్వకంగా కలిసి తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారని తెలిపారు.

# వైద్యం వికటించడంతో వ్యక్తి మృతి

## న్యాయం జరగాలని కుటుంబ సభ్యుల ఆందోళన

*కారేపల్లి, జూలై 17,, ప్రభాతవార్త :*

తన కాలుకు పుండ్లు తగ్గడం లేదని వైద్యం కోసం హాస్పిటల్‌కి వచ్చిన వ్యక్తికి ఇంజక్షన్‌లు ఇవ్వడంతో వైద్యం వికటించడంతో మృతి చెందిన ఘటన కారెలప్లిలో చోటు చేసుకుంది. బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన వారు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం మాణిక్యారంకు చెందిన రేపాకుల లాలయ్య (55)( భార్య వీరమ్మతో ఖమ్మంలో అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. కాలికి పుండ్లు అయి మానకపోవడంతో చూపించుకుందామని కారేపల్లిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు వచ్చారు. లాలయ్యను పరీక్షించిన వైద్యుడు డా॥ రాఘువులు 2 ఇంజక్షన్లు వేశాడు. ఇంజక్షన్ వేసిన వెంటనే తల తిరుగుతుందని, నరాలు గుంజుతున్నాయని మృతుడు తెలిపారు. అదే క్రమంలో శరీరం కూడా రంగు మారుతుండటంతో నోటి నుండి నురగలు



రావడంతో వెంటనే ఆ వైద్యులు మరో 3 ఇంజక్షన్‌లు వేశారు. అయిన పలితం లేకపోవడంతో ఆస్పత్రిలోనే మృతి చెందాడు. వైద్యం వికటించడంతోనే లాలయ్య మృతి చెందాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ఆందోళనకు దిగారు. రోగికి ముందస్తు పరీక్షలు నిర్వహించకుండానే ఇంజక్షన్ వేయటంతో అవి వికటించినట్లు మృతిని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్‌ల కారణంగానే లాలయ్య మృతి చెందాడని తమ కుటుంబానికి న్యాయం



జరగాలని కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. ఈ విషయమై డా॥ రాఘవులును వివరణ కోరగా.... గతంలో తన వద్దకు వైద్యానికి వచ్చేవాడని, ఈ క్రమంలో ఆస్పత్రికి వచ్చిన తర్వాత ఆయాసం వస్తున్న క్రమంలో డెక్రడాన్, సెపీగ్జిమ్ ఇంజక్షన్‌లు వేశానని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆరోపణలో వాస్తవం లేదని, అతనికి కార్డియాక్ బరెస్ట్ అయ్యి ఉంటుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## అరుణాచలంకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు
## ఆర్టీసీ ఆర్ఎం సరిరామ్

*సత్తుపల్లి, జూలై 17, ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగిండచంతోపాటు దేహదారుఢ్యాన్ని, పని ఒత్తిడిని దూరం చేస్తాయని ఖమ్మం ఆర్టీసి రీజనల్ మేనేజర్ సరిరామ్ అన్నారు.బుధవారం సత్తుపల్లి ఆర్టీసీని సందర్శించిన ఆయన డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు లక్ష్యే లక్ష్యంలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథిగా హాజరై న ఆర్ఎం సరిరామ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందడమే కాకుండా పని ఒత్తిడిని కూడా దూరం చేస్తాయని ఆయన అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని బస్టాండ్‌లలో మరమ్మతులు త్వరలోనే పూర్తి చేస్తామని, ప్రయాణికులు కూడా ఉద్యోగులకు సహకరిస్తూ అర్టీసి బలోపేతానికి



కృషి చేయాలని ఆయన కోరారు. అరుణాచలగిరి ప్రదర్శనకు వెళ్లే ప్రయాణికులకు ఖమ్మం, భద్రాచలం నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎం కోరారు. ఖమ్మం రీజియన్ పరిధిలోని సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలు అత్యధికంగా బుకింగ్ చేసిన సత్తుపల్లి విలేజ్ బుకింగ్ అధికారి (వీబివో) కిన్నెర ఆనందరావు, వి. సునీతలను ఈ సందర్భంగా ఆర్ఎం సరిరామ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఖమ్మం రీజియన్‌లో తిప్పాల్సిన బస్సుల సంఖ్యకంటే 100 మంది డ్రైవర్‌ల కొరత ఉన్నప్పటికీ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్సులు తిప్పుతున్నట్లు ఆయన తెలిపారు. కల్లూరు, వీఎం బంజర్ బస్టాండ్‌లను ఆయన సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ,



అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, అసిస్టెంట్ ఇంజనీర్ సిలివేరు సాహితి, కార్గొ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మున్నీర్ పాషా, ఏడిసిలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# చిన్నగుబ్బలమంగీలో భారీగా చేరిన వరద నీరు

**దుమ్ముగూడెం మండలంలో**

**ఎడతెరిపి లేని వర్షంతో**

**పొంగిపొర్లుతున్న వాగులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని తాటివారిగూడెం గ్రామం వద్ద ఉన్న గుబ్బలమంగీ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరింది. మంగళవారంరాత్రి సమీప ఛత్తీస్‌ఘడ్, దుమ్ముగూడెం మండలంలో ఎడతెరిపి లేని వర్షం కురవడంతో భారీగా వరద నీరు గుబ్బలమంగీ ప్రాజెక్టులో చేరింది. దీంతో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యంలో నీటితో నిండిపోయి అలుగుపోసుకుంది. అలుగు ద్వారా ప్రవహరించిన వరద నీరు గుబ్బలమంగీ వాగులోకి రావడంతో గుబ్బలమంగీ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. అలాగే దుమ్ముగూడెం మండలంలోని కురిసిన భారీ వర్షానికి పలు



వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని అనేక చెరువుల్లో వరద నీరు చేరుకుంది.

**-నీట మునిగిన నారచీరల ప్రదేశం**

దుమ్ముగూడెం మండలంలోని కురిసిన భారీ వర్షానికి ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయ సమీపంలో ఉన్న సీతమ్మ వారి నారచీరల ప్రదేశం మొత్తం వరద నీటితో మునిగిపోయింది. సీతవాగు ఉధృతంగా ప్రవహించి వరద నీరు నారచీరల ప్రదేశానికి చేరడంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం శ్రీరాముని రాతి సింహాసనం, సీతమ్మ విగ్రహం, సూర్పనక చెట్టు ప్రదేశం, అక్కడ ఉన్న దుకాణ సముదాయాలు మొత్తం నీటిలో మునిగాయి. పర్ణశాలకు వచ్చిన యాత్రికులను ఆ ప్రదేశం వద్దకు వెళ్లకుండా దేవాలయ అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో నారచీరల ప్రదేశం తిలకించకుండానే భక్తులు వెనుతిరిగారు.

## తాలిపేరు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

*చర్ల, ప్రభాతవార్త ::*



చర్ల మండలంలో తాలిపేరు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పెరగడం వలన గేట్లు ఎత్తి దిగువకు ప్రాజెక్టు అధికారులు విడుదల చేయడంతో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ప్రాజెక్టును సందర్శించారు. తాలిపేరు ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాలయంలోని సీసీ కెమెరాలను పర్యవేక్షించారు. దిగువన ఉన్నగ్రామాలకు ముందస్తుగా సమాచారాన్ని తెలియజేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధికారులు, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

*చర్ల, ప్రభాతవార్త :*




చర్ల మండలం తహసీల్దార్ కార్యాలయంలో 17 కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా పంపిణీ చేశారు. మండల తహసీల్దార్ నరసింహారావు, ఆర్ఐ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

తొలిఏకాదశి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో రేగుబల్లి గ్రామానికి చెందిన పాండవ కృష్ణ భజన మండలి బృందం పూజా కార్యక్రమాలు నిర్వహించి భజనలను చేశారు. భజన బృందం అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆధ్వర్యంలో ఏకాదశి విశిష్టతను వివరించారు. అలాగే మండలంలోని నడికుడి వద్ద కాళికా దేవి ఆలయంలో దుమ్ముగూడెంలోని శ్రీముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో, లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో, సీతారాంపురంలోని శివాలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.



## మిషన్ భగీరథ కార్మికుడి మృతికి ఐఎఫ్‌టీయూ సంతాపం

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలంలో ఆర్/డబ్ల్యూ పంప్ హౌస్ వద్ద వాచ్మెన్‌గా పనిచేసే మిషన్ భగీరథ కార్మికుడు అనారోగ్య కారణంగా మద్దిబోయిన సంతోష్ బుధవారం మరణించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీధ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ, మిషన్ భగీరథ కార్మికులకు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తమ సంతాప సానుభూతిని తెలిపారు. నాయకులు కొండా చరణ్, మేడి సుందర్ మాట్లాడుతూ .. సంతోష్ మరణం ఎంతో బాధాకరమని, మిషన్ భగీరథ కార్మిక ఉద్యమానికి తీరని లోటని అన్నారు. కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని చర్ల సూపర్‌వైజర్ అధికారికి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించి అధికారి వీలైనంత మేరకు సంతోష్ కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, వినయ్, రాజేష్, కిరణ్, నాగరాజు, ప్రశాంత్, పవన్, వెంకట్, అరుణ్, బాబు, ప్రశాంత్, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు జలాలను ఏజెన్సీ ప్రాంతాలకు మళ్ళించాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*




సీతారామ ప్రాజెక్టు జలాలను ఏజెన్సీ జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతాలకు మళ్ళించాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం, మణుగూరు, ఎన్‌డీఎల్‌సీ సభ్యురాలు నున్నం భూలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని చింతలక్ష్మి నగర్‌లో జరిగిన ప్రచార కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గత నెల 19వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ వేశారని, త్వరలో సీతారామ ప్రాజెక్టు నీళ్లను పాలేరు రిజర్వాయర్‌కు సప్లై చేస్తామని చెప్పారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు నీరు అందించాలనే లక్ష్యంతో అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించారని, జిల్లా పరిధిలో సాగునీరు, త్రాగునీరు అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని, దీనిని జిల్లా మంత్రులు ఖండించాలని, ఈ అంశంపై ఏజెన్సీ ప్రజలకు విస్తృతంగా ప్రచారంనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అనుబంధ ప్రజా సంఘాల భద్రాచలం, మణుగూరు డివిజన్ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, జక్కం కొండలరావు, దుర్గం ప్రజయ్, మంగీలాల్, పెదగోని ఆదిలక్ష్మి, కొడిమి రాధ, కప్పల సూర్యకాంతం, రాపర్తి లక్ష్మి, కురసం సుజాత, లక్ష్మీనారాయణ, మర్ల కృష్ణ, సోడె అచ్చమ్మ, కణితి వెంకటమ్మ, జీ.నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

**-సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి**

**-టీజేసీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

పోడు వ్యవసాయ సాగుదారులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం సీపీయం అనుబంధం టీఏసీజీఎస్ ఆధ్వర్యంలో జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలోని గద్దమడుగు, చెరుపల్లి, జిన్నెగట్ట, మారాయిగూడెం, తదితర గ్రామాల్లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తరతరాలుగా పోడు సాగుచేసుకుంటున్న సాగుదారులందరికి ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వాలని, కొంతమందికి హక్కుపత్రాలు ఇచ్చినా ఇంకా చాలా మంది రైతులకు హక్కు పత్రాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్‌లో ఉన్న పట్టాలు అందించాలని, రైతులకు పంట రుణాలు, త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం, వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికేట్లు ఇవ్వాలని, వలస గ్రామాలకు కనీస వసతి సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోనబోయిన ధర్మరాజు, రామారావు, మడకం నాగేశ్వరరావు, ఇరమయ్య, మాస ఉంగరాజు, సోడి ఇరమయ్య, జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాలిపేరుకు వరద పోటు

**-25 గేట్లు ఎత్తివేత**

**-70వేల క్యూసెక్కుల నీరు విడుదల**

*చర్ల, ప్రభాతవార్త :*





తాలిపేరు ఎగువ ఉన్న ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టుకు చెందిన 25 గేట్లను ఎత్తి 70వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ ఉన్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు వరద ఉధృతి మరింత పెరిగితే అన్ని గేట్లను పూర్తిగా ఎత్తి మరింత నీటిని విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 70వేల క్యూసెక్కులు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్లు వదిలేస్తున్నారు.

# పార్టీ, ప్రజా సంఘాల విస్తరణ కోసం కృషి చేయాలి

- ప్రజల మౌలిక అవసరాలు తీర్చే వరకు విశ్రమించను- ఎమ్మెల్యే సమక్షంలో వంద కుటుంబాలు సీపీఐలో చేరిక





కొత్తగూడెం అర్బన్, - ప్రభాతవార్త:

పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించడం ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీతో పాటు ప్రజా సంఘాలని విస్తరింపజేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో బుధవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని, సాబీర్‌పాషాలు సమంలో వంద కుటుంబాలు సీపీఐలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలో ప్రతీ పల్లెకు, బస్తీకి కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం లాంటి కనీస మౌలిక వసతులు కల్పించేందుకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గడిచిన ఏడు నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. కొన్ని పనులు నిర్మాణ దశలో ఉండగా, మరికొన్ని పనులు పూర్తయ్యాయని అన్నారు. నియోజకవర్గానికి మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. చల్ల వెంకటేశ్వర్లు, మంగ వెంకటమ్మ, హుస్సేన్, బార్ల సంజీవరావు, పుల్లయ్య నేతృత్వంలో వంద మంది సీపీఐలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, విజయ్, చారిజ, దుర్గ, ధర్మరాజు, నరసింహా, వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్‌చంద్, రత్నకుమారి, కిలారు ప్రసాద్, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మీలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు



కొత్తగూడెం టౌన్, జూలై17 - ప్రభాతవార్త:

తొలి ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. బుధవారం కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలోని శ్రీ రామకృష్ణ శారదా కుటీర్‌లో ఏకాదశిని పురస్కరించుకొని శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర అఖండ పారాయణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డీఎస్పీ పరీక్ష కేంద్రం వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలు

- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

కొత్తగూడెం క్రైం, జూలై 17 - ప్రభాతవార్త:



కొత్తగూడెం జిల్లా పరిధిలో జూలై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు జరిగే డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీ వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ చట్టం 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని డీఎస్పీ రెహమాన్ తెలిపారు. జూలై 18 నుంచి ప్రతి రోజు రెండు సెషన్లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు డీఎస్సీ పరీక్ష ఉంటుందని అన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 ఆంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డీజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, పోలీసులకు సహకరించాలని సూచించారు.

## కేటీపీఎస్ స్క్రాప్ తరలింపుపై నిపుణుల కమిటీ విచారణ చేయాలి: కామేష్ డిమాండ్



పాల్వంచ టౌన్, జూలై 17 - ప్రభాతవార్త:

కేటీపీఎస్ పాత పాలనంట్ స్క్రాప్ తరలింపులో జరిగిన అవినీతి అక్రమాలపై నిపుణుల కమిటీ విచారణ చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పాల్వంచలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మొదటి వారంలోనే కేటీపీఎస్ పాత ప్లాంట్ స్క్రాప్ తరలింపుపై ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తాయని, ఈ విషయంపై వార్తా కథనాలు కూడా వచ్చాయని అన్నారు. టెండర్ల ప్రక్రియలో కూడా అవతకవలు జరిగాయని, ఈ క్రమంలో నిజాలను నిగ్గు తేల్చాలని మొట్టమొదటగా స్పందించి బీఎస్పీ అన్నారు. దానికి స్పందించిన జెన్కో ఉన్నతాధికారులు విచారణ కమిటీ నియమించారని స్పష్టం చేశారు. అయితే గతంలో ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించిన ఎమ్మెల్యే స్క్రాప్ 80 వాతం తరలించిన తర్వాత స్పందించడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు., వెంటనే విచారణ కమిటీ నిజాలను నిగ్గు తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, వసుంధర, రంజిత్, సరోజ, చరణ్ పాల్గొన్నారు.

## ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్‌లో ఉద్యోగ నియామకాలు

కొత్తగూడెం అర్బన్, జూలై 17 - ప్రభాతవార్త:

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) ఉద్యోగాల భర్తీ కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. ఆసక్తి ఉన్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఆధార్ కార్డు ఒక జిరాక్స్ సెట్‌ను తమ వెంట తీసుకొని ఈ నెల 20వ తేదీ శనివారం ఇంటర్వ్యూకి హాజరుకావాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీకి బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, బీఎస్సీ ఎంఎల్‌టీ, బీ ఫార్మసీ చేసిన వారు కావాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భద్రాచలం ఏరియా ఆస్పత్రిలోని 108 ఆఫీస్‌లో ఇంటర్వ్యూ ఉంటుందని అన్నారు. హైదరాబాద్‌లో పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఇంటర్వ్యూకు హాజరుకావాలని, మరింత సమాచారం కోసం 8500205652 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



కొత్తగూడెం అర్బన్, జూలై 17 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కోలన టెస్టింగ్ ల్యాబ్ పక్కన కొత్తగా నిర్మాణం అవుతున్న ఏరియా వర్క్‌షాప్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గర్భగుడి ద్వారం నిలబెట్టారు. హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పూజారి, వర్క్‌షాప్ గుడి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నుంచి ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఉపేదర్‌బాబు, సత్తార్‌పాషా, మధుకృష్ణ, అవోక్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు సంతకాల సేకరణ



లక్ష్మీదేవిపల్లి, జూలై 17 - ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 20వ వార్డు కాంగ్రెస్ నాయకుడు అజ్మీరా పూర్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణాన్ని హేమచంద్రాపురం పంచాయతీ మీదుగా ఇల్లెందు బైపాస్ రోడ్డు విస్తరణకు రైల్వే స్థల సేకరణకు 20వ వార్డులో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మారెనకట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, వై.శ్రీనివాసరెడ్డి, తలుగు అనీల్, ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, మసూద్, సుదర్‌రాజ్, క్లాసిక్ రమణ, సుందర్‌లాల్ కోరి, బాలపాసి, పల్లపు వెంకటేశ్వర్లు,కనకం సూరిబాబు, వాణిరెడ్డి, కూరపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంబో క్లస్టర్‌ను సందర్శించిన ఎస్పై



చంద్రుగొండ, జూలై 17 -ప్రభాతవార్త:

మండలంలోని బెండలపాడు గ్రామ శివారులోని బ్యాంబో క్లస్టర్‌ను బుధవారం ఎస్పై గంజి స్వప్న సందర్శించారు. వెదురుతో తయారు చేస్తున్న ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆదివాసీ యువకులు బ్యాంబో క్లస్టర్‌ను ఏర్పాటు చేసి పేదలకు ఉపాధి కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగభూషనం, మల్లం కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## చిరుతానుపాడులో వైద్య శిబిరం



పాల్వంచ, జూలై 17 - (ప్రభాతవార్త):
పాల్వంచ డివిజన్‌లోని ఉల్వనూరు పంచాయతీ పరిధిలోని చిరుతానుపాడు మారుమూల అటవీ గ్రామంలో భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు వైద్య బృందాన్ని పంపి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. గిరిజనులందరికీ వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ తెలిపారు. బుధవారం పంచాయతీలోని చిరుతానుపాడు గ్రామంలో గొత్తికోయ ఆవాసాలలో ప్రతీ ఇంట్లో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఆరోగ్యం బాగాలేదని సమాచారం పీవో దృష్టికి రాగా ఆయన స్పందించి వెంటనే డీఎంహెచ్‌వోకు తెలిపారు. ఆయన స్పందించి వైద్య సిబ్బందిని ఆ గ్రామానికి పంపించి మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయించారు. కొందరికి వైరల్ జ్వరాలు సోకాయని, చిన్న పిల్లలు సరైన ఆహారం తీసుకోపోవడం వల్ల రక్తహీనతతో బాధపడుతున్నారని ఆయన అన్నారు. ప్రతీ ఒక్కరికీ వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ప్రస్తుత వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తేజశ్రీ, రాజు, ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కొత్వాలను సన్మానించిన 1104 నాయకులు



పాల్వంచ, జూలై 17 - (ప్రభాతవార్త):
నూతనంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా ఎన్నికైన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును కేటీపీఎస్ 1104 యూనియన్ నాయకులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు సన్మానించారు. ఆయన స్వగృహానికి వెళ్లి శాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండోరా శ్రీను, కొత్తపల్లి శ్రీను, కొత్తపల్లి సోమయ్య, దాసరి యాకయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, 1104 నాయకులు కేశబోయిన కోటేశ్వరరావు, రాజేందర్, రజక సంఘం ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు




పాల్వంచ రూరల్, జూలై 17 - (ప్రభాతవార్త):
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో తొలిఏకాదశి పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆషాడమాసంలో వచ్చే తొలిఏకాదశి వేడుకలను



వైభవంగా జరిపించారు. 108 కలశాలతో ప్రతిష్ఠాపన చేశారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. జగన్నాథపురం - కేశవాపురం గ్రామానికి చెందిన మహిళలు కలశాలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోరజనికుమారి, పాల్గొన్నారు.

## ఆలిండియా నాట్యరవళి పోటీల్లో చిన్నారుల ప్రతిభ



పాల్వంచ, జూలై 17 - (ప్రభాతవార్త):
విశాఖపట్నంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో జరిగిన 35వ ఆలిండియా నాట్యరవళి డాన్స్ పోటీల్లో పాల్వంచకు చెందిన శ్రీ సంతోషిణి నాట్య నిలయం చిన్నారులు ప్రతిభ కనపర్చారు. సబ్ జూనియర్స్ కూచిపూడి విభాగంలో ధాత్రిశ్రీసాయి, మాన్విత, సంకీర్తన, మీనాక్షిలు సోలో పెర్ఫార్మెన్స్‌లో రాణించారు. అదే విధంగా కూచిపూడి జూనియర్స్‌లో కార్తీక, యోగిత స్పెసల్ జ్యూరీ, కూచిపూడి గ్రూప్‌లో యోషిత అండ్ గ్రూప్ సత్తా చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు రమాదవేఙ రాం చిన్నారులను అభినందించారు.

## మహోన్నత త్యాగానికి ప్రతీక మొహరం: కొత్వాల



పాల్వంచ, జూలై 17 - (ప్రభాతవార్త):
మహోన్నత త్యాగానికి ప్రతీక మొహరం పండుగ అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే మొహరం సందర్భంగా



బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగులో గిరిజనులు ఏర్పాటు చేసిన పీర్ల చావడిలో మొహరం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, గిరిజన నాయకులు బానోత్ హుస్సేన్, జాటోత్ బాలాజీ నాయక్, అజ్మీరా రవి, ప్రశాంత్, నూనావత్ రూప్‌సింగ్, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, దండు భరత్, వజ్జల రాము, కొండలరావు, చిన్ని పండు పాల్గొన్నారు.

## వ్యక్తికి రక్తదానం చేసిన స్నేహితులు

పాల్వంచ, జూలై 17 - (ప్రభాతవార్త):
పాల్వంచ బాపూజీ నగర్‌కు చెందిన నాగూర్‌బాషాకు ప్లేట్‌లెట్స్ పూర్తిగా పడిపోయింది. దీంతో అత్యవసరంగా ప్లేట్‌లెట్స్ ఎక్కించాలని వైద్యులు చెప్పారు. దీంతో సదరు కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా ఖాసీంకు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం, జగదీష్‌లు కలిసి రక్తదానం చేశారు.






## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి తాటి ఆర్థిక సహాయం



ములకలపల్లి, జూలై 17, (ప్రభాతవార్త):
నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించిన అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. బుధవారం ఎస్ శ్రీనివాస్ స్వగ్రామం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నారక్కపేట గ్రామంలో జరిగిన ఎస్ఐ దశదిన కార్యక్రమంలో తాటి పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇదిలా ఉండగా కుటుంబ సభ్యులకు తాటి వెంకటేశ్వర్లు రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని మరణించడం బాధాకరమని అన్నారు. పరామర్శించినవారిలో ఆయనతోపాటు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ముదిగొండ శ్రీనివాస్, గాదెగాని వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వృక్ష సంయుత వ్యవసాయంపై అవగాహన



ములకలపల్లి, జూలై 17, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని గుండాలపాడు గ్రామంలో రైతులకు వృక్ష సంయుత వ్యవసాయం పట్ల రైతులకు ఐటిసి బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్న భూమిలో ఏక పంటకు బదులుగా రెండు పంటలను పండించుకుంటే రెండు పంటల నుండి ఆదాయం పొందవచ్చునని మేనేజర్ జయప్రకాష్ రైతులకు వివరించారు. వృక్ష సంయుత వ్యవసాయం వలన ఏక కాలంలో ద్వి పంటల నుండి ఫలసాయం పొందవచ్చునని తద్వారా రైతుకు అధిక ఆదాయాలు వస్తాయని వివరించారు. ఈ క్రమంలో జామాయిల్ మొక్కలను ఆగ్రో మోడల్‌గా నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్, కోఆర్డినేటర్ రంగారావు, కమ్యునిటి ఆర్గనైజర్ సమ్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 75 కేజీల గంజాయి పట్టివేత

పాల్వంచ, జూలై 17 - (ప్రభాతవార్త):
ఛత్తీస్‌గఢ్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు తరలిస్తున్న గంజాయిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. సుమారు 15 లక్షల విలువ గల 75 కేజీల గంజాయిని హోండా ఐ10 కారులో తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయితో పాటు నింధితులను అదుపులోకి తీసుకొని కారును సీజ్ చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన నరదేవ్‌సింగ్, అతుల్‌పాల్‌లు గుర్తించారు. కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌గౌడ్ తెలిపారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా వ్యాప్త ఉద్యమం: నున్నా

*మధిర,జూలై17ప్రభాతవార్త*



విద్యార్ధులు,యువత భవిష్యత్ పై తీవ్రప్రభావం చూపుతున్న మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా విద్యార్ధులు, యువతను సమీకరించి వాటి వ్యతిరేకంగా అవగాహన సదస్సులను ఉద్యమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు తెలిపారు. మధిర మండల పరిధిలోని శ్రీరస్తు కళ్యాణమండపంలో కొనసాగుతున్న సిపిఎం పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశాల్లో నిర్ణయాలను ఆయన వెల్లడించారు. విద్యార్థులు యువతలో ప్రాశ్చాత్యనాగరికత, విశృంఖల సాంకేతికతల నేపథ్యంలో మేధస్సును పెంచుకోవడం కంటే చెడువ్యసనాలకు దగ్గరవుతుండడం పట్ల ఆయన ఆవేదనను వ్యక్తంచేసారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగాలు చేస్తున్న నిర్మూలనచర్యలు నామమాత్రంగా మారాయని, వీటి మూలాలపై దృష్టిసారించేదిశగా ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఆదేశాలు కార్యరూపం దాల్చడం లేదన్నారు. విద్యార్ధుల తల్లితండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారు చెడు వ్యసనాలకు దగ్గరకాకుండా పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. తెలంగాణ వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియచేసేందుకు సాయుధ రైతాంగపోరాట చరిత్రను ప్రజలకు తెలియచేయడం కోసం పోరాటాల వారసత్వం కలిగిన గ్రామాలలో చరిత్రను స్ఫురింపచేసేలా సభలు,సమావేశాలను నిర్వహించాలని ప్లీనరీలో నిర్ణయించినట్లు నున్నా తెలిపారు. అలాగే స్థానిక సమస్యలపై, కార్మికులు, రైతాంగ, వ్యవసాయకూలీలు, పేదప్రజల సమస్యలపై నిత్యం ప్రజలతో మమేకమవుతూ వాటి పరిష్కారం కోసం ఆందోళనలు చేయాలని,ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్దంకావాలని పార్టీ శ్రేణులకు నిర్ధేశనం చేసినట్లు నున్నానాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపెం రాష్ట్ర కమిటసభ్యులు పొన్నంవెంకటేశ్వరరావు, చింతలచెర్వుకోటేశ్వరరావు, మాచర్లభారతి, బుగ్గవీటిసరళ, వై. విక్రమ్, బూక్యవీరభద్రం, బొంతురాంబాబు, ఎర్రశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో రుణమాపీ సంబురాలు

*అశ్వాపురం,జులై17,ప్రభాతవార్త.*



నేడు (గురువారం)మధ్యాహ్నాం 3.00గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచే రైతుల రుణమాఫీ లాంఛనంగా ప్రారంభిస్తూ లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమం వున్నందున మల్లెలమడుగు రైతువేదికలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ఏర్పాటుచేసినందున రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు బ్యాంకు ప్రతినిధులు ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

## ఆదివాసి మేధోమధనం




*అశ్వాపురం,జులై17,ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర స్థాయి షెడ్యూల్ ఏరియా ప్రాంత పరిరక్షణపై బుధవారం హైదరాబాద్‌లోని గురుస్వామి సెమినార్ హాల్‌లో ఆధార్ సొసైటీ ఎఇడబ్ల్యుసిఎ ఎఎంసిఎస్ ఎఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివాసీ మేధోమధనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రిటైర్డ్ హైకోర్ట్ జడ్జి చంద్రకుమార్ పేసా రూపకర్త ప్రముఖ హైకోర్ట్ న్యాయవాది పల్లా త్రినాధరావు హాజరై మాట్లాడుతూ జీఓ నెంబర్ 3 చట్టానికి చట్టభద్రత కల్పించడానికి వున్న అవకాశాలను ప్రత్యామ్నాయాలపై వివరణ ఇస్తూ ఆదివాసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చేలా కృషిచేయాలని గ్రామ మండల జిల్లా స్థాయి సంఘాలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంనుండి ఆధార్ సొసైటీ రాష్ట్ర నాయకులు పొడియం బాలరాజు ఎఇడబ్ల్యుసిఎ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం నాగేశ్వరరావు ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు కల్లూరి నర్సింహారావు ఎటిఎ నాయకులు పూనెం వెంకటేశ్వర్లు ఇర్ప వెంకటేశ్వర్లు జేఏసీ నాయకులు ఇర్ప నర్సింహారావు హాజరయ్యారు.

## నేరడలో ఘనంగా మొహరం పండుగ వేడుకలు

*చింతకాని, జూలై 17, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని నేరడ గ్రామంలో మొహరం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మొహరం పండుగ అనేది అత్యంత విశిష్టతంగా వైభవంగా అన్ని కులాలకు మతాలకు, రాజకీయాలకతీతంగా ఈ పండుగను జరుపుతారు. నేరడ గ్రామంలో జిల్లాలో చెప్పుకునే విధంగా అత్యంత వైభవంగా మొహరం వేడుక ఏర్పాటు చేసి కులాల వారీగా దేవుడికి పూజలు నిర్వహిస్తారు. మాదిగలు డబ్బుకు వాయిద్యాలతో సంబురాలు చేస్తారు. బీసీలు గుండంలో భక్తిశ్రద్ధలతో పెద్ద పెద్ద మొద్దులు ఎత్తుకొచ్చి వేస్తారు. ముస్లిం, పద్మశాలి సోదరులు సవార్లు ఎత్తుకొని అసైదులో అంటూ గెంతు లేస్తారు. ఇలా ఈ పండుగని పెట్టే దీంపిన దగ్గర నుండి ఏడొద్దులు, తొమ్మిదద్దులు పద్దతులు సరగతులు నిర్వహిస్తారు. ఇలా భక్తిశ్రద్దలతో వారం రోజులు ఏకులమైన, ఏ మతమైనా సరే ఈ గ్రామంలో కోడిగుడ్డు మాంసం లాంటి నీసు కూడా ముట్టకుండా ఈ పండుగలు నిర్వహిస్తారు. ఈ రోజు చివరి రోజు కాబట్టి ఊరు ఊరంతా సవర్లతో ఊరేగింపు చేస్తారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు అందరు కలిసి స్దానిక గ్రామ పెద్దలు దూసరి నేతాజీ, ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు నివాసానికి సవర్లతో వెళ్ళి వారికి దీవెనలు ఇచ్చారు. ముస్లీం సహోదరులు మధర్ సాహెబ్ ఎస్‌కె సొంద్ సాహెబ్, షేక్ సైదా, వద్దదు సాహెబ్ తదితరులు పండుగ వేడుకలలో పాల్గొన్నారు.

## గ్రామంలో తీరిన లోవేల్డేజ్ సమస్య.... 25కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఓపెనింగ్...

*చింతకాని,జూలై 17, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో గత కొన్ని నెలల నుంచి లోవెల్టేజ్ సమస్యతో తరచూ గ్రామంలో రాత్రి సమయంలో గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య ఏర్పడుతుంది. ఈ సమయంలో గ్రామంలో అదనంగా ట్రాన్స్‌ఫార్మరం ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో గ్రామంలో 25కెవి ట్రాన్స్‌ఫార్మరంను ఏర్పాటు చేసి ఓపెనింగ్ ఏడి తిలక్ విద్యుత్ శాఖ ఏఈ వెంకన్న ప్రారంభించారు. బుధవారం గ్రామంలో లోవేల్టేజ్ సమస్య తీరి రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్ వస్తుందని ఏడి తిలక్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొల్లి గోవిందరావు, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, దొబ్బల హన్మంతరావు, దొబ్బల నర్సింహారావు, వడ్డే రమేష్, లైన్‌మ్యాన్ కిషన్, విజయ్, హెల్పర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారులకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



*కరకగూడెం,జులై17,ప్రభాతవార్త.*

మండలంలో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగిప్రవహించడంతో పలు వంతెనలవద్ద రోడ్డు తెగిపోయింది. బుధవారం మండలంలో పర్యటించిన అధికారులు వంతెనల వద్ద తెగిపోయిన రహదారులను పరిశీలించారు. రహదారులు తెగినచోట వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణీకులు అప్రమత్తంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ రాజేందర్ ఎఇ సక్రు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోనును బాధితునికి అప్పగించిన ఎస్ఐ



*బోనకల్, జులై 17, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు అనే వ్యక్తి గత పది రోజుల క్రితం వివో వై 200 అనే మోడల్ సెల్‌ఫోన్‌ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోగొట్టుకోగా స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసు పోర్టల్ సిఇ ఈయర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్‌ఫోన్ ట్రేస్ చేసి బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బుధవారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగిలించిన సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్‌లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్‌ఫోను తిరిగి తనకు దక్కడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సువర్ణబాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో రుణమాఫీ సంబరాలు

*బోనకల్, జులై 17, ప్రభాతవార్త*

రైతువేదికలో నేడు రుణమాఫీ సంబరాలను రైతులు వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా వీక్షించవచ్చుని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రైతులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

## ర్త్రాష ప్రభుత్వం రజకుల సమస్యలపై స్పందించాలి

### -తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెంచలపు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకుల సమస్యలపై స్పందించి రజకుల అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెంచలపు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్‌పై దృష్టి సారించేందుకు రజక సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాల తెలిపారు. అదేవిధంగా రజకుల సమస్యలపై కూడా స్పందించాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, గవర్నమెంట్ ఆసుపత్రిలో, హాస్టల్స్‌లో దోబీ పోస్టులు రజకులకు ఇవ్వాలని, దానికి సంబంధించిన కాంట్రాక్ట్‌లు రజకులకు కల్పించాలని కోరారు. జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క రజకులకు ఫించన్ ఇవ్వాలని, గత ప్రభుత్వం తీసుకున్న భూములు కూడా ఇప్పించాలని కోరారు.

# జాతరను తలపిస్తోన్న వైన్‌షాప్

- పెద్దమ్మగుడి సమీపంలోనే ఏర్పాటు
- పది పంచాయతీల బెల్టు షాపులకు ఇక్కడి నుంచే మద్యం తరలింపు
- క్వార్టర్‌పై అదనంగా రూ.30 వరకు వసూలు
- ఎంఆర్‌పీ కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం : ఎక్సైజ్ సీఐ




- జాతరను తలపిస్తోన్న వైన్‌షాప్...

**పాల్వంచ రూరల్, ప్రభాతవార్త:**

"పెద్దమ్మతల్లి... పేరు వినగానే అందరికీ పాల్వంచ జగన్నాథపురం - కేశవాపురం మధ్యలో వెలిసిన అమ్మవారు గుర్తుకొస్తారు... ఎందుకంటే ఆ తల్లి అంత మహిమలు కలిగిన దేవత... అయితే అమ్మవారి ఆలయానికి ప్రతీరోజు భక్తుల తాకిడీ ఎక్కువగానే ఉంటుంది. ప్రధాన రహదారి పక్కనే ఉంటుంది కాబట్టి ఎవరైనా సరే ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లి వచ్చినా పెద్దమ్మతల్లిని దర్శించుకోకుండా వెళ్లరు. భద్రాచలం వెళ్లి వచ్చే భక్తులు మార్గమధ్యలో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని ఇంటికి వెళ్తుంటారు.." అయితే భక్తుల సందడితో అమ్మవారి ఆలయం రోజూ జాతరలా కనిపిస్తుది. అయితే ఆలయానికి అతి సమీపంలో ఏర్పాటు చేసిన ఓ వైన్‌షాపు ఇప్పుడు జాతరను తలపిస్తోంది. దర్శనానికి వచ్చే భక్తులు అక్కడికి వెళ్లి మద్యం కొనుగోలు చేస్తుండటంతో వైన్ షాపు కూడా రద్దీగా కనిపిస్తుంది. ఎవరైనా కొత్తగా వచ్చిన వారు చూస్తే అక్కడేంటి జాతరలా జనం ఎగబడుతున్నారనుకోక తప్పదు. పవిత్ర పుణ్యక్షేత్రానికి అతి సమీపంలో వైన్ షాపును ఏర్పాటు చేయడంతో పాటు ఎంఆర్‌పీ కంటే రూ.20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తుండటంతో భక్తులు చేసేదేమీలేక కొనుగోలు చేస్తున్నామని ఆరోపిస్తున్నారు...

ఎంతో పేరొందిన మహిమ గల తల్లి పెద్దమ్మతల్లి... ఆలయానికి సమీపంలోనే వైన్ షాపును ఏర్పాటు చేయడంతో ఏదో ఒక మొక్కు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులు, కోడి, మేకలను అమ్మవారికి బలిచ్చి అక్కడే వండుకొని తిని వెళ్లే వారు అందరూ వైన్‌షాపులోనే మద్యం కొనుగోలు చేస్తుంటారు. అంతేకాకుండా పెద్దమ్మ తల్లి గుడి అంటే అందరికీ సెంటిమెంట్ ఎక్కువ గా ఉంటుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయం సమీపంలో పదుల సంఖ్యలో ఫంక్షన్ హాళ్లను కూడా ఏర్పాటు చేశారు. దీంతో రోజూ ఏదో ఒక ఫంక్షన్ జరుగుతుంది. అలా ఫంక్షన్లకు వచ్చిన వారు కూడా ఈ వైన్‌షాపులోనే కొనుగోలు చేయాల్సి వస్తుండటంతో నిర్వాహకులు ఎంఆర్‌పీ కంటే అధికంగా ధరలు పెంచి విక్రయిస్తుండటంతో చేసేదేమీ లేక, ఇక్కడ అవే ధరలుంటాయోమే అనుకొని వారు కూడా కొనుగోలు చేసుకుంటున్నారు. అయితే ఈ వైన్‌షాపు వద్ద జనం రద్దీ ఎక్కువ కావడంతో జాతరను తలపిస్తోంది.

**- క్వార్టర్‌పై అధనంగా రూ.30 వరకు వసూలు**

పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన వైన్‌షాప్ వద్ద జాతరను తలపించేలా రద్దీ నెలకొంటోంది. ఇదే అదునుగా చూసిన నిర్వాహకులు ఏకంగా ఎంఆర్‌పీ ధరలపై ఒక క్వార్టర్‌కు రూ.20 నుంచి రూ.30 అధనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు చెప్తున్నారు. ఈ షాపు నుంచే 10 పంచాయతీలకు చెందిన బెల్టు షాపులకు ఇక్కడి నుంచే స్టాక్ పంపిస్తున్నారు. ఈ వైన్ షాపును చూస్తే బార్‌షాప్‌ను తలపిస్తోంది. అధిక ధరలకు వసూలు చేస్తున్న షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని భక్తులు, మందుబాబులు కోరుకుంటున్నారు.

**- ఎంఆర్‌పీ కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం : ఎక్సైజ్ సీఐ**

ఎంఆర్‌పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ తెలిపారు. పెద్దమ్మగుడి సమీపంలో వైన్‌షాపులో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న విషయంపై వివరణ కోరగా... బుధవారంవెళ్లి అక్కడ తనిఖీ చేయడం జరుగుతుందని, అధనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఆర్‌పీ ధరలకే మద్యం విక్రయాలు జరగాలని సూచించారు.

# రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణగౌడ్



## రహస్యంగా జరిగిన కార్యక్రమంలో బాధ్యతల స్వీకరణ
## మల్లు భట్టి ప్రధాన అనుచరుడిగా వైరాకు దక్కిన మరో పదవి



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో ఒక పోరాట యోధుడిగా మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడిగా పనిచేసిన వైరాకు చెందిన నాయుడు సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అవకాశం లభించడం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతోంది. హైద్రాబాద్‌లో బుధవారం అట్టహాసంగా జరిగిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్‌తో పాటు జిల్లాకు చెందిన శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో పాటుగా పలువురు నాయకులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. మాజీ మార్కెట్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జయపాల్, నాయకులు వెంకట నర్సా రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తదితరులు ఈ సందర్భంగా నాయుడుకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయన అనుక్షణం శ్రమించారు. భట్టి విక్రమార్క రాజకీయ ప్రస్థానంలో ఆయనకు వెన్నంటి తోడు నీడలా నడిచారు. పదవులు లేకున్నా, పార్టీ కోసం భట్టి విక్రమార్క అనుచరుడుగా శ్రమించారు. కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి భట్టి విక్రమార్క చేపట్టిన ప్రతి కార్యక్రమంలోను ఆయన పాల్గొన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో సిఎల్పీ నాయకుడుగా భట్టి విక్రమార్క చేపట్టిన ఆసుపత్రుల యాత్ర, అన్నదాతల పడుతున్న కష్టాలను చూసి చేపట్టిన రైతులతో ముఖాముఖి యాత్ర ఆపై భద్రాచలం నుంచి ఖమ్మం వరకు చేపట్టిన సైకిల్‌యాత్ర కన్వీనర్‌గా పనిచేశారు. చివరిగా రాష్ట్రమంతా సిఎల్పీ నాయకుడిగా భట్టి విక్రమార్క చేపట్టిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర కన్వీనర్‌గా ఆయన ప్రతి అడుగులోనూ తోడుగా నిలిచారు. హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాయుడు సత్యనారాయణకి బిసి వర్గాల నుంచి గొప్ప ఆదరణ లభిస్తుంది. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడితే తప్పకుండా పదవులు లభిస్తాయని చెప్పేందుకు నాయుడు సత్యనారాయణ ఒక ఉదాహరణ అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.



## 25వ డివిజన్‌లో అన్నదానం ప్రారంభించిన మేయర్

**కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త:**

నగరంలో 25వ డివిజన్ సుతారి వీధి రిక్కాబజార్ నందు మొహరం పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం ప్రారంభించారు. అనంతరం దర్గాలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 25వ డివిజన్ గోళ్ల వెంకట్ దుర్గా మోల్సా బ్‌శాలి, అశ్రిఫ్, మున్నా, శంకర్, శ్రీను, ఖరీమ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి చేనేత హస్తకళల ప్రదర్శన ప్రారంభం

**కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త:**



నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నందు శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శనను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి బుధవారం ప్రారంభించారు. హస్తకళ వస్తువులు, చేనేత వస్తువులు ఆగస్టు 9వరకు ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హస్తకళ వస్తువులు చేనేత వస్త్రములు ప్రదర్శన అమ్మకాలు జరుగుతాయని నిర్వహకులు పద్మజ తెలిపారు. ఈ సదవకాశాన్ని ఖమ్మం నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భక్తి ప్రపత్తులతో తొలి ఏకాదశి

**ఖమ్మంకల్చరల్ జూలై 17 ప్రభాతవార్త :**



హిందువుల తొలి పండగైన తొలి ఏకాదశిని నగర ప్రజలు బుధవారం భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైష్ణవ దేవాలయాలను భక్తులు దర్శించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో విష్ణువు దేవున్ని పూజించారు.గోపద్మ వ్రతాలను పాటించారు.జొన్న పేలాలు బెల్లం కలిపి దంచిన సత్తుపిండిని దేవునికి సమర్పించి ఆరాగించారు.నగర ంలోని రంగనాయక గుటపై కొలువైన స్వయంబు శ్రీలక్ష్మీరంగనాథ స్వామి ఆలయంలో నవకలశంలతో ప్రత్యేక అభిషేకాలు, సహస్ర నామార్చన. అనంతరం సుదర్శన యాగం,సహాస్త్ర దీపాలంకరణను ఘనంగా నిర్వహించారు.సుదర్శన యాగం ను విశ్వశాంతి,లోకసంరక్షణార్థం సమస్త ప్రజలు ఆయురారోగ్యంతో ఉండాలని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగనాథ భక్త మండలి చైర్మన్ జోలకంటి సతీష్‌కుమార్ ,సభ్యులు,శ్రీను ,అశోక్,శేఖర్,రవికుమార్‌లు పాల్గొన్నారు. కాలవొడ్డు శ్రీవీరాంజనేయ స్వామి వారికి లక్షమల్లెల తో సహస్రనామ అర్చన నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ప్రభాతటాకీస్ రామాలయం ,ఇందిరనగర్ రామాలయం,వెంకటేశ్వరస్వామి దేవాలయం, లక్ష్మీనరసింహాస్వామి దేవాలయాలలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ డిమాండ్




**కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త:**
కోతలు, కొరతలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుల రుణమాఫీ చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మాస్‌లైన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని నిర్ణయించడానికి రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకుంటామన్న ప్రభుత్వ ప్రకటనతో అనేక మంది రైతులు భయాందోళనలకు గురవుతున్నారని గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా రేషన్‌కార్డులు ఇవ్వలేదని, రేషన్‌కార్డులో పేర్లు తొలగించడంగాని చేర్చడం కాని అవకాశం లేదని దీని కారణంగా దశాబ్దం క్రితమే వేరైనా కుటుంబాలు సైతం రేషన్‌కార్డులో ఒకే కుటుంబం ఉంటే ప్రమాదం ఉంది కనుక దాని పరిగణలోకి తీసుకుంటే చాలా మంది రైతులు రుణమాఫీ అమలు కాదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్‌కార్డులు నిబంధన తొలగించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులందరికి రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ల్యాండ్ ఎలిజిబిలిటి కార్డుల ద్వారా అనేక వేల మంది సన్నచిన్నకారు రైతులు రుణాలు పొందారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి రుణమాఫీ జరిగే అవకాశం లేదని తక్షణమే ల్యాండ్ ఎలిజిబిలిటి కార్డు ద్వారా రుణాలు పొందిన రైతులందరికి కూడా రుణమాఫీని అమరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఒక ఎకరం భూమి ఉన్న రైతులను కలిపి జెఎల్పి అనే గ్రూపులు ఏర్పర్సి దాని ద్వారా రైతులకు రుణాలు ఇచ్చారని అటువంటి రైతులకు రుణమాఫీలు ప్రభుత్వం ఏం చేయదలుచుకుందని ఆయన ప్రశ్నించారు. సుమారు 16లక్షల మంది తెలంగాణలో కౌలు రైతులు ఉన్నారని వీరికి ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించే ప్రయత్నం చేయటం లేదని దాని వల్ల నిజంగా వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు అటు గిట్టుబాటు ధర రాక ఇలు రైతు భరోసా అందగా రుణాలు మాఫీ కాక మరింతగా అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కౌలు రైతును గుర్తించి వారికి పంట రుణాలు పెట్టుబడి సాయం రుణమాఫీ అందజేయాలని అన్నారు. రేషన్‌కార్డులు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం తదితర సమస్యలను పై ప్రభుత్వం సన్నీరుగా ఉందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మంజిల్లాకు నీరు అందిస్తున్న ప్రభుత్వం ఇల్లందు ప్రాంతాన్ని మినహాయించడం సరికాదని, ఇల్లందు ప్రాంతాన్ని కూడా సీతారామ ప్రాజెక్టులు తీసుకొచ్చి సాగునీరు తాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వ్యవసాయ కార్మికులకు నెలకొక్క వెయ్యి రూపాయలు చక్ర సంవత్సరానికి 12000 ఇస్తామన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించారు. కానీ ప్రకటించిందని రెక్కల తప్ప ఆస్తులు లేని వ్యవసాయ కార్మికుల విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. రేషన్‌కార్డులు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి డబ్బులు పెన్షన్లు పోడు భూములకు పట్టాలు తదితర సమస్యలపై ఈనెల 22న తహాశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్నట్లు 29న జిల్లా కలెక్టరేట్ల ముందు ఆందోళన నిర్వహించాలని ఆగస్టు 21న చలో హైద్రాబాద్ కార్యక్రమాలు చేపడతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్‌లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రంగయ్య, చిన్న చంద్రన్న గుమ్మడి నరసయ్య వి.ప్రభాకర్, గోకినపల్లి వెంకటేశ్వర్లు, ముద్ద బిక్షం, ఎం.కృష్ణ రామకృష్ణ, గుగ్ర అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, జి.రామయ్య, సి.వై.పుల్లయ్య, ఆవుల ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## వసుప్రద ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మేయర్

**కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త:**
నగరంలో వసుప్రద ఎగ్జిబిషన్ కమ్ సేల్స్‌ను తొలి ఏకాదశి శుభాకాంక్షలతో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో రియల్ కంచీవరం చీరలు, దుప్పట్లు, లెహంగాస్ కొత్త సేకరణలు జులై 17, 18 తేదిల్లో ఉదయం 10 గంటల నుండి రాత్రి 8గంటల వరకు కొనుగోలు ప్రదర్శనలు కొనసాగుతాయని ప్రొపైటర్ దేవికారాణి తెలిపారు. కావున ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, కర్నాటి రమాదేవి పాల్గొన్నారు.



## శ్రీవరప్రదాత షిర్డిసాయి మందిరంలో శ్రీసాయి సత్య వ్రతం

**ఖమ్మం కల్చరల్, జులై 17, ప్రభాతవార్త:**
గాంధీచౌక్ శ్రీ వర ప్రదాత షిర్డీ సాయి మందిరంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీసాయినాథునికి చందనంతో అభిషేకం, శ్రీ సాయి సత్య వ్రతంను నిర్వహించారు. అనేక మంది సాయి మాలధరించిన బాబా భక్తులు దంపతులతో పాల్గొని విజయవంతం చేశారు. శ్రీ సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సత్సంగ సేవారత్న శ్రీశ్రీశ్రీ ప్రబోదానంద డా.జి.వీరభద్రం గురువుచే సత్సంగం అనంతరం సాయి హారతులు, నీరాజన మంత్ర పుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు, సాయినాథుని భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం పండుగ

**ఖమ్మం కల్చరల్, జులై 17, ప్రభాతవార్త:**
ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కులమతాలకి అతీతంగా మొహరం పండుగను మొహరం కమిటి బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని వీధుల్లో పిరీలను ఊరేగింపుగా చేసి భక్తులు పూజలను అందజేశారు. ఈ మొహరంలో లాల్‌సాహెబ్ పిరికి భక్తులు అందరూ పూజలు నిర్వహించారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొహరం కమిటి అధ్యక్షుడు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో మొహరం కమిటి సభ్యులు షేక్ రంజాన్, షేక్ హుస్సేన్, షేక్ జానీ, షేక్ లాల్ సైదులు, షేక్ మదర్, షేక్ బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఐయన్‌టీయుసీ



### – కొండా పద్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా నియామకం

### – జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీగా వీసరి అంజయ్యగా నియామకం

**కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త:**
స్థానిక సంజీవ్ రెడ్డి భవన్ లో ఐ యన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. కొత్త సీత రాములు మాట్లాడుతూ ఐ యన్ టీ యు సీ ని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తలకు జిల్లా కమిటీ అండగా ఉంటుంది. యూనియన్‌లో సమూచిత స్థానం కల్పిస్తుందన్నారు. వారం రోజులో కమిటీని ఏర్పాటు చేసి, మండల కమిటీ లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఐ యన్ టీ యు సీ కార్యకర్తలు ఎవ్వరు గొడవలకు పోవద్దని, సీతారాములు ఏర్పాటు చేసిన కమిటీ నే అమలు అవుతుందన్నారు. తరువాత మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండా పద్మ కు నియామాక పత్రం అందజేశారు. అలాగే జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ (సోషల్ మీడియా )గా వీసరి అంజయ్యకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు యమ్. డి. వై. పాషా, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, గజ్జి సూర్య నారాయణ, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు పద్మ, భవాని వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్సులు, పోతగాని రమణ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్టీసి ఖమ్మం డిపో నూతన డిఎంగా బాధ్యతల స్వీకరించిన పి.దినేష్‌కుమార్

### పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు

**కార్పొరేషన్,జులై 17, ప్రభాతవార్త:**



ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన మేనేజర్‌గా పి.దినేష్‌కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ డిపో మేనేజర్‌గా పదోన్నతి పొంది బుధవారం మధ్యాహ్నం ఖమ్మం డిపో మేనేజర్ ఛాంబర్‌లో నూతన డిపో మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.దినేష్‌కుమార్‌ను ఆర్టీసి స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. తొలి ఏకాదశి పండుగ పర్వదినాన డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించటం సంతోషదాయకమని వారి పదోన్నతి ఉద్యోగ ప్రస్థానం విజయవంతం కావాలని అల్‌దిబెస్ట్ సార్ అంటూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన అందరికి నూతన డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రదాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య, సీనియర్ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు, గడ్డం అయోధ్య, అనంతారం ఏసోబు, వికెరావు, గడ్డం వెంకయ్య, ఆర్టీసి ఉద్యోగుల పొదుపు పరపతి సహకార సంఘం ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీ ప్రాంతాలకు సీతారామా జలాలను తరలించాలి

**సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రదర్శన**




*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*

గోదావరి జలాలను తరలించేందుకు నిర్మించిన సీతారామా ప్రాజెక్టు జలాలను భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలకు తరలించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన నిర్వహించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రాచలం, మణుగూరు ఎన్డీఎల్సీ సభ్యురాలు సున్నం భూలక్ష్మీ మాట్లాడుతూ గత నెల 19 తేదీన సీతారామా ప్రాజెక్టు ట్రయల్ రన్ నిర్వహించారని అన్నారు. త్వరలోనే ఈ ప్రాజక్టు నీటిని పాలేరు చెరువుకు తరలిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని చెప్పారని ఇప్పుడు డిజైన్ మార్పుతో చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు సాగు నీరు, త్రాగు నీరు అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంత కళ్లల్లో కారం కొట్టి నోట్లో దుబ్బ కొట్టి గోదావరి జలాలను కృష్ణ ఆయకట్టు స్థిరీకరణకు తరలించబోతున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు దీన్ని పూర్తిగా వ్యతిరేకించాలన్నారు. మన నీళ్ల కోసం మనమే పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందని ఇందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందులో భాగంగానే కరపత్రాలతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, దుర్గం ప్రణయ్, మంగీలాల్, ఆదిలక్ష్మీ, రాధ, సూర్యకాంతం, లక్ష్మీ, సుజాత, లక్ష్మీనారాయణ, కృష్ణ, అచ్చమ్మ, వెంకటమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*



ఈ నెల 18న సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోడు భూముల హక్కు పత్రాల కోసం నిర్వహించే కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మణుగూరు మండలం సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు కోరారు. ఆయన బుధవారం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వలస ఆదివాసీలు విద్యుత్ సౌకర్యం, సాగు నీరు వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎస్టీ సర్టిఫికేట్ కూడా వలస ఆదివాసీలకు లేవన్నారు. అన్ని సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బొల్లం రాజు, నందం ఈశ్వర్‌రావు, లెనిన్‌బాబు, నర్సింహారావు, వంగయ్య, గంగయ్య, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదు

**మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులకు బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చట్టబద్ధంగా కార్మిక వర్గానికి అందాల్సిన ప్రయోజనాల కోసం యాజమన్యాన్ని ప్రశ్నించే వారికి ఏదో ఒక సాకుతో చార్జిషీట్ ఇస్తున్నారని అన్నారు. కనీసం గనుల వద్ద అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. యాజమాన్యం కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల నిర్లక్ష్య దోరణి అవలంబిస్తుందని ఏరియాలో కార్మిక వర్గం భయాందోళకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏరియా అధికారులు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అందుబాటులో అంబులెన్స్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో పీరీల పండుగ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*

పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం, పినపాక మండలాల్లో పీరీల పండుగను బుధవారం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆయా మండలాల్లో పీర్ల ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. పీరీలను ఎత్తుకుని ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అగ్ని గుండం చుట్టూ సంప్రదాయంగా ప్రదక్షిణలు చేస్తూ ఆనందంగా గడిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విచ్చల విడిగా నడుస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కర్నే బాబురావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎక్సైజ్ సీఐని కలిసి చట్ట వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో పీవీకాలనీ, మల్లారం, కూవనవరం గేటు సమీపంలో, సింగరేణి మేయిన్ చెక్ పోస్టు వరకు అనేక బెల్టు షాపులు ఇబ్బడి ముబ్బడిగా నడుస్తున్నాయని అన్నారు. ఈ మార్గం గుండానే పెద్ద ఎత్తున కార్మికులకు డ్యూటీలకు హాజరవుతారని పరిశ్రమలకు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐని కోరడం జరిగిందని ఆయన తెలిపారు.

## రైలు సర్వీసులను పునరుద్ధరించాలి

**మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 17 :*

మణుగూరు రైల్వే స్టేషన్ నుండి రద్దు చేసిన రైలు సర్వీసులన్నింటిని వెంటనే ప్రారంభించాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుల నాగరాజు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు నుండి నడిచే రైలు సర్వీసులను కరోనా కరణంగా రద్దు చేయడం జరిగిందని దేశంలో అన్ని సర్వీసులు పునరుద్ధరించాని మణుగూరు నుండి నడిచే రైలు సర్వీసులను మాత్రం పునరుద్ధరించలేదన్నారు. ఈ ప్రాంతం రైల్వే ప్రయాణికులు రైలు సర్వీసులు లేకపోవడంతో ఎంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాకు విచ్చేస్తున్న రైల్వే డివిజన్ మేనేజర్ ఈ అంశాన్ని పరిశీలించాలని కోరారు. సింగరేణి రైలును మణుగూరు వరకు పొడగించాలని కోరారు.

## పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి

**ముంపు ప్రాంతాలను పరిశీలించిన డిఎస్పి రవీందర్ రెడ్డి**

*పినపాక, జులై 17, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం పోలీసు స్టేషన్‌ను డిఎస్పి వంగా రవీందర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పోలీసు సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని, నిషేధిత మత్తు పదార్థాలు రవాణా, వాడకంపై నిత్యం నిఘా పెట్టాలని సూచించారు. అనంతరం గోదావరి ముంపు గ్రామాలైన రావిగూడెం, గ్రామాలను ఆయన పరిశీలించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో గోదావరి వరద ముంపు ఉన్న బాధిత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ స్థానిక అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహరం

*చింతకాని ప్రభాతవార్త*





మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో బుధవారం మొహరం వేడుకను ఘనంగా నిర్వహించారు. కులమతాలకతీతంగా గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో అంగరంగవైభవంగా పండుగను నిర్వహించి మతసామరస్యానికి మొహరం ప్రతీక అని చాటిచెప్పారు. పది రోజుల పాటు నిష్టనియమాలతో ఉపవాసాలు ఉంటూ పీరీలను ఎత్తుకుని ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్ని గుండం చుట్టూ సంప్రదాయంగా ప్రదక్షిణలు చేస్తూ పరవశించిపోయారు. అలై దుల అంటూ ఆడుతూ పాడుతూ పది రోజుల పాటు మొహరం వేడుకను అంభరాన్నంటేలా నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొహరం వేడుకను విజయవంతంగా ముగించారు.

## భద్రాద్రిలో కుక్కల స్వైర విహారం

**-తీవ్ర ఆందోళనలో పుణ్యక్షేత్ర వాసులు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత నెల రోజుల్లో వందల సంఖ్యలోనే స్థానికులు కుక్క కాటు భారిన పడ్డారు. పట్టణంలోని దాదాపు అన్ని కాలనీలలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ స్థానికులపై విరుచుకుపడుతున్నాయి. ప్రాణభయంతో ప్రజలు పరుగులు తీస్తున్నప్పటికి వెంట పడి మరి కరుస్తున్నాయి. ప్రజలు వీధుల్లోకి రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం ప్రతి రోజు ఏదో ఒక సందులో ప్రజలు కుక్కకాటు భారిన పడుతూనే ఉన్నారు. గతంలో కాస్త ఈ ప్రమాదం తక్కువ ఉన్నప్పటికి ఈ ఏడాది రెట్టింపు అయింది. నడి రోడ్లపై గుంపులు గుంపులుగా కుక్కలు నిలబడుతూ భయంకరమైన అరుపులతో ప్రజలను ఉక్కిరిబిక్కిరికి లోను చేస్తున్నాయి. ప్రజలు ఆసుపత్రుల పాలు అవుతుండడంతో వైద్య ఖర్చులు భరించలేక పడరాని పాట్లు పడుతున్నారు. స్థానిక గ్రామపంచాయతీ అధికారులు ఈ కుక్కల స్వైర విహారానికి అడ్డుకట్ట వేయడం లేదని, దీంతో కుక్కకాటు భారిన పడాల్సి వస్తుందని పుణ్యక్షేత్ర వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి పరిష్కారం చూపాలని లేదంటే ప్రజల ప్రాణాలు హరీ అనే లేకపోలేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల వ్యాప్తంగా మొహరం వేడుకలు బుధవారం ఘనంగానిర్వహించారు. త్యాగానికి ప్రతీక అయిన ఈ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో పేరీలను ప్రధాన వీధులలో ఊరేగించి అనంతరం పాత గొమ్మూరు వద్ద ఉన్న దర్గా వరకు ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు. బూర్గంపహాడ్ నుంచి ఊరేగింపుగా పీరీలను పాత గొమ్మూరు దర్గా వద్ద రెండు గ్రామాలకు సంబంధించిన పీరీలను ఆలింగణం చేసుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గ్రామస్తులు హాజరయ్యారు.

# స్టేట్ ఇంక్లైన్ గని ప్రమాద మృతులకు నివాళులు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని స్టేట్ ఇంక్లైన్‌గనిలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన 43 మంది ఉద్యోగులు, కార్మికులకు ఏరియా జీఎం జాన్ ఆనంద్ నివాళులు అర్పించారు. బుధవారం 24 ఏరియాలో మృతులకు గుర్తుగా ఏర్పాటు చేసిన స్మృతి వనం సమాదుల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ 1938వ సంవత్సరంలో స్టేట్ ఇంక్లైన్ గనిలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై 37 మంది పురుషులు, 6గురు మహిళా కార్మికులు గని ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. 1886వ సంవత్సరంలో బ్రీటీష్ శాస్త్రవేత్త డా.కింగ్ ఇల్లెందు ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని గుర్తించిన నేపథ్యంలో దక్కన్ కంపెనీ పేర 1889వ సంవత్సరంలో బొగ్గు బావులను తవ్వారన్నారు. మొట్ట మొదటి సారిగా సింగరేణిలో 59671 టన్నుల బొగ్గును 49 సంవత్సరాలు కొనసాగిన క్రమంలో దురదృష్టవశాత్తు 1938 మార్చి 12వ తేదీన జరిగిన ప్రమాదంలో భారీ ప్రమాదం



జరిగిందన్నారు. ఆనాడు జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగులు, కార్మికుల మృతికి గుర్తుగా నాటి నుంచి నేటి వరకు సింగరేణిలో మొహర్రం నాడు సెలవు దినంగా ప్రకటించడంతోపాటుగా ఇల్లెందు ప్రాంతంలో శుక్రవారం రోజున వారాంతపు సెలవుదినంగా ప్రకటిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏజీఎం(ఐ.డి) గిరిధర్‌రావు, ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, డీజీఎం (పర్సనల్) మోహన్‌రావు, డీజీఎం (సివిల్) రవికుమార్, దనుంజయ్‌రావు, అంజిరెడ్డి, శివకుమార్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నాయకులు మహబూబ్ పాల్గొన్నారు.

తెబొగకాసం ఆధ్వర్యంలో ....



తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో 24 ఏరియాలోని స్మృతి వనం వద్ద గల సమాదుల వద్ద ఏరియా ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మెన్ దిండిగాల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ మృతి చెందిన ఉద్యోగులు, కార్మికులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి స్మృతి వనాన్ని సుందరంగా తీర్చిదిద్ది సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందుకు పూర్వవైభవం తీసుకురావాలని నాయకులు అన్నారు. తెలంగాణకే తలమానికంగా మారిన సింగరేణి ఇల్లెందు ఏరియాకు పూర్వవైభవం తీసుకొచ్చే విధంగా సంస్థ కృషి చేయాలని పేర్కొన్నారు.

# వైద్యవిధాన పరిషత్‌లోకి మార్చిన వైద్యం తీరు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు 30పడకల ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యాలలు, సరైన వైద్యం అందక ప్రజలు అవస్థలు పడుతున్నారని వైద్యశాలను వైద్యవిధాన పరిషత్‌లోకి మార్చినా తీరుమారడంలేదని సిపిఐ జిల్లా కార్యవర్గదర్శి సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీకి పెద్దదిక్కైన ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యపరీక్షల రూ.10లక్షలతో వైద్యపరికరాలు ఏర్పాటు చేసినా వైద్యులు లేక వినియోగించక అలంకారప్రాయంగా మారాయని అన్నారు. ఈసీజీ వంటి పరికరాలు పనిచేయని



దుస్థితిలో ఉన్నాయని 30పడకల వైద్యశాలలో నామమాత్రపు వైద్యం అందడంతో ప్రజలు ప్రయివేటు వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా వైద్యశాలలో అనుబందంగా ఉన్న ఆయూష్ వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది బదిలీలపై వెల్లడంతో నేటికీ నియమించకపోవడంతో సేవలు నిలిచిపోయాయని అన్నారు. వైద్యశాలలో ఈసీజీ వంటి పరికరాలు పనిచేయని దుస్థితిలో ఉన్నాయని విద్యుత్తు సరఫరాకు ఆటంకమైతే చీకటిమయంలో రోగులు ఇబ్బందులను ఎదుర్కొనాల్సిందేనని ఉన్నజనరేటర్ ఆనమమాత్రంగానే పనిచేస్తుందని ఆరోపించారు. అంతే కాకుండా ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలు, అత్యవసర సేవలకు సంబందించి వైద్యశాలలో అంబులెన్సు అందుబాటులో ఉండేదని నేడు ఆసర్వీసుకూడా లేకపోవడంతో ప్రయివేటు వాహనాలలు తరలించేందుకు రూ.వేలు ఖర్చుఅవుతున్నాని వాటిని భరించే పరిస్థితి లేక పేద ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు గడదాసు నాగేశ్వర్‌రావు, ఉడత ఐలయ్య, బొల్లి కొమరయ్య, బంటు యాదగిరి, వడ్డకొండ పోచయ్య, అఫ్జల్, ఈర్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# జర భద్రం..భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు: సిఐ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: జర భద్రం..బంగారు భవిష్యత్తులను ఆగం చేసుకోవద్దు..దుర్వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను కోల్పోవద్దు..సమాజంలో మోసగాళ్లు పెరిగిపోయారు..వారి చేతుల్లో మీ బతుకులను పెట్టొద్దు. తల్లిదండ్రుల కలలను నీరుగార్చే పనులకు దూరంగా ఉండండి అంటూ ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బుధవారం ఇల్లెందు పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై, డ్రగ్స్, కొత్తట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైం నేడు ప్రపంచాన్ని, దేశాన్ని వనికిస్తుందని అటువంటి నేరగాళ్ల వలలో చిక్కవద్దని



సెల్‌ఫోన్‌లకు, అపరిచితుల ద్వారా వచ్చే మెసెజ్ జోలికి వెళ్లొద్దని సుచించారు. ఇప్పటికై దేశంలో అనేక మంది సైబర్‌నేరగాళ్ల బారిన పడి రూ.కోట్ల రూపాయలను క్షణోల్లో కోల్పోతున్నారని తెలిపారు. ఇల్లెందులో సైతం సైబర్‌నేరగాళ్ల ఊబిలో పడిమోసపోయిన పలు విషయాలను గుర్తు చేశారు. గంజాయ్, మాదక ద్రవ్యాల వల్ల విద్యార్థుల జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయ్, మత్తుపదార్థాలను సేవించడం వల్ల జీవితాలు నాశనం కావడమే కాదు పోలీసు కేసులతో ఇబ్బందులు గురవ్వక తప్పదని అన్నారు. ప్రతి ఒక్కరి వద్ద సెల్‌ఫోన్ ఉన్న నేపథ్యంలో గంజాయ్ సేవించే, విక్రయించే, సరఫరా చేసే విషయాలను తమకు చేరవేయాలని అటివారి పేర్లను గోప్యంగా ఉంచుదామనని మీరిచ్చే సమాచారంతో గంజాయ్‌ను అరికట్టవచ్చని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా ద్విచక్రవాహానాలను నడిపే వారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపుతూ పట్టుబడ్డా ప్రమాదాలు చేసినా కేసులు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నాగేశ్వర్‌రావు, పిఈటీ నాజీం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి, కార్పోరేషన్ చైర్మెన్‌కు శుభాకాంక్షలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ హస్తకళ కార్పోరేషన్ చైర్మెన్ సాయుడు సత్యంను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం కలిసి శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇరువురిని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం షరతులు లేకుండా రైతుల రుణమాఫీ చేయాలని ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని న్యూడెమోక్రసీ మాస్‌లైన్ ఎల్లన్న భవన్‌లో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంలో ఏకకాలంలో షరతులు లేకుండా రెండులక్షల రుణమాఫీ చేయాలన్నారు. పదేళ్ల పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలు గడుస్తున్నా రైతుల సంక్షేమం గురించి విస్మరించిందన్నారు. వర్షాకాలం నేపథ్యంలో రైతులు పంటల సాగుకు బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పాతరుణాలను మాఫీ చేసి కొత్తరుణాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బుర్ర రాఘవులు, రైతు సంఘం నాయకులు రాసాల కనకయ్య, బొల్లం శ్రీను, కోడి కృష్ణ, పాల్గొన్నారు.

## మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను ఇలెందులో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ సభలో కార్యచరణ రూపొందించి ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా కార్మికులకు సంక్షేమ బోర్డున ఏర్పాటు చేసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, డి.మోహన్‌రావు, నరాటి వెంకటేశ్వర్లు, వెంకన్న, రామిశెట్టి నర్సింహారావు, నూనెశ్వర్‌రావు, సైదులు, జగన్, ఎన్సం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# " ఏకలవ్య " లో హర్యానా ఉపాధ్యాయులా....?

- ఉత్తర భారతీయులు 9మంది, జార్ఖాండ్ నుండి ఒకరు. - గేటు కీపర్‌లు, స్వీపర్లు తెలంగాణ వాళ్ళు.
- భృతి కోల్పోయిన 36మంది సిఆర్టీలు. -స్వభాషా పండితులను నియమించాలని ఆదివాసీల డిమాండ్



దమ్మపేట రూరల్ ,జూలై 17 ప్రభాతవార్త :

ఆదివాసీ గిరిజన పల్లెల్లో విజ్ఞానం పెంపొందించడానికి మారుమూల గిరిజన గ్రామాలలో అనాటి ప్రభుత్వాలు " ఏకలవ్య " అను పేరుతో గిరిజనులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఏకలవ్య అంటేనే గిరిజన ఆదివాసీకి చెందినవాడు గనుక ఆదివాసీలకు మెరుగైన విజ్ఞానాన్ని అందించే దిశగా అతని పేరుతోనే పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పాఠశాలల్లో పూర్తి గా ఇంగ్లీష్ మీడియంలలోనే ఉంటాయి. ఆరవ తరగతినుండి ఇంటర్మీడియేట్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో ఈ పాఠశాలలను నిర్వహిస్తుంటారు. వీటిని కొంత కాలం వరకు సక్రమంగానే నిర్వహించినప్పటికీ వాటిలో అనేక అక్రమాలు చోటుచోసుకుంటున్నాయని గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. తాజాగా ఈ విధ్యాసంవత్సరం ఆరంభ దశలోనే అనేక అనుమానాలు చోటుచేసుకున్నాయి. గండుగులపల్లి ఏకలవ్య గురుకుల పాఠశాలలో మొత్తం 33 మంది ఉపాధ్యాయులకు గానూ 24 మంది ఉపాధ్యాయులు హర్యానా నుండి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ సెల్ మాజీ రాష్ట్ర ఆదివాసీ కన్వీనర్ కారం శ్రీరాములు బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఈ గిరిజన మారుమూల ప్రాంతంలో గిరిజన బిడ్డలకు తెలుగు భాష మాత్రమే అంతంతగా మాట్లాడటం, రాయడం వరకు నేర్చుకున్నారని, ఇంగ్లీష్ భాషలో గిరిజన బిడ్డలు చదువుకోవాలని విద్యార్ధుల తల్లిదండ్రులు ఆశపడినట్లు ఇక్కడ పాఠశాల ఏకలవ్య గురుకులంలో లేదని ఆరోపించారు. ఇక్కడికి వచ్చిన ఉత్తర భారత ఉపాధ్యాయుల కు గిరిజన బిడ్డలతో మాట్లాడే కనీస తెలుగు రాదని, ఖాళీ సమయాలలో గిరిజన విద్యార్ధులు ఉపాధ్యాయులతో ఎలా ఇంట్రాక్ట్ అవుతారని ఆవేధన వ్యక్తం చేశారు. అంతేగాక 36 మంది సిఆర్టీలు వివిద విభాగాలలో ఇప్పటివరకు ఉద్యోగ విధులు నిర్వహించారని, వారందరికి ఏ విధమైన భాధ్యతలు ఇవ్వకపోవడంతో అందరూ ఒక్కసారిగా విధులనుండి బహిష్కరింపబడ్డారని ఆరోపించారు. కానీ గేటు దగ్గర ఉండే గేటు కీపరు, పరిశుభ్రత చేసే స్వీపరు, వంట చేసే పనివారు మాత్రం తెలంగాణ కు చెందిన ఆదివాసీలే కావాలని, ఇంకా ఆదివాసీలను ఎట్టి చాకిరి చేయించడానికే కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంత గిరిజన పాఠశాలల్లో తెలంగాణ కు చెందిన ఏ ఒక్కరూ అర్హులు కారా...? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మొత్తం 23 ఏకలవ్య పాఠశాలలు ఉంటే దాదాపుగా అన్ని పాఠశాలల్లో ఇదే విధానం కొనసాగుతుందా..? లేక మారుమూల గిరిజన ప్రాంతంలోనే ఆదివాసీలకు అన్యాయం చేయాలనే కుట్రతో ఈ నియామకాలు చేపట్టారా..? అనే అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం కాబట్టి రెండు నెలలు కావస్తున్నాగానీ క్రొత్త అడ్మిషన్ లు జరగడం లేదని, పాఠశాలల్లో ఉన్న విద్యార్ధులు మళ్ళీ తిరిగి రావడంలేదని ఆవేధన చెందారు. ఒక వేళ గిరిజన తల్లిదండ్రులు తీసుకువచ్చి తమ బిడ్డలను పాఠశాలలో చేర్పించడానికి కనీసం తెలుగు రాని వారితో ఎలా మాట్లాడాలో తెలియక భయబ్రాంతులకు లోనవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. గుర్తు తెలియని ప్రాంతాలనుండి గుర్తు తెలియని ఉపాధ్యాయులను గురుకుల పాఠశాలల్లో నియమిస్తే యుక్త వయస్సుగల గిరిజన ఆడబిడ్డలకు ఏమైనా అఘాయిత్యాలు జరిగితే భాధ్యులెవరని...? ప్రశ్నించారు. ప్రభుత్వం ఆలోచనతో ఈ ప్రాంత ఉద్యోగులను నియమించాలని లేని పక్షంలో ఆదివాసీల సత్తా చాటుతామని కారం డిమాండ్ చేశారు.

# వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలి




బయ్యారం,జూలై17,ప్రభాతవార్త

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి రోజు కూలీలకు రూ.600 ఇవ్వాలంటూ తెలంగాన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంద రాజన్న, అలువాల వీరయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో కూలీరేట్ల పెంపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ రావడంతో పనులు దొరుకక వ్యవసాయ కూలీలు అర్థాకలితో అలమటిస్తున్నారన్నారు. విద్య, వైద్యం ఖర్చులు బారంగా మారాయన్నారు. లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామాల్లో చాటింపువో విస్తృత ప్రచారం నిర్వహించి కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు మోహన్, మారయ్య, వెంకటమ్మ, పుష్ప, సుగుణ, సావిత్రి పాల్గొన్నారు.

# ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యే కనకయ్య స్పందించాలి



గార్ల, జులై17 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కమ్యూనిటి ఆరోగ్యకేంద్రంలో పూర్తిస్థాయి వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించి సమస్యలను పరిష్కరించాలని అందుకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరంకనకయ్య తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐద్వ జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని కోరుతు ఐద్వ మండలకమిటి ఆద్వర్యంలో చేపట్టిన నిరహారదీక్ష బుధవారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఆమే దీక్షశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి మద్దతు తెలుపుతూ ఆమే అన్ని సౌకర్యాలతో నిర్మించిన 30పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యసిబ్బంది లేకపోవడంతో రోగులుఅనేక అవస్థ లు పడుతు న్నారన్నారు. రాత్రివేళలో అత్యవసర వైద్యం నిమిత్తం ఆసుపత్రిలో వైద్యులు లేక ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు అనేకం ఉన్నా జిల్లా అధికారులు స్పందించకపోవడం మరిదారుణం అన్నారు. గతమూడు రోజులుగా నిరహారదీక్షలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కనీసం దీక్షాశిభిరాన్ని సందర్శించి డిమాండ్లను తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం బదిలీల పక్రీయ జరుగుతుందని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని జిల్లా వైద్యాధికారుల సూచనల మేరకు నిరహారదీక్షలను విరమించడం జరుగుతుందని, బదిలీల పక్రీయ అనంతరం ఆసుపత్రిలో వైద్యసిబ్బందిని నియమించకపోతే దశలవారిగా ఆంధోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఆసుపత్రి సమస్యలపై గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు ఆమే తెలిపారు. దీక్షశిభిరం నుండి ప్రధాన వీధుల గుండా ప్రధర్శన ర్యాలీ నిర్వహించారు. ప్రధర్శనరాలీలో కందునూరి శ్రీనివాస్,కందునూరి కవిత, సత్యవతి, మల్లెల నాగమణి, రమా, సిహెచ్ మౌనిక, వంగూరి పద్మ, లక్ష్మీ,పాల్గొన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## పండుగల శుభాకాంక్షలు తెలిపిన జారె

దమ్మపేట, జూలై 17 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పండుల శుభాకాంక్షలు తెలిపారు. తొలి ఏకాదశి పర్వదినం పురష్కరించుకొని నియోకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మొహర్రం పర్వదినం పురష్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు జారె ఆదినారాయణ ముస్లిం సోదరులకు మొహరం శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి



దమ్మపేట, జూలై 17 ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆరు గ్యారెంటీల అమలును డిమాండ్ చేస్తూ రూపొందించిన కరపత్రాన్ని మండల పరిధిలోని లింగాలపల్లిలో జరిగిన సమావేశంలో ఆవిష్కరించి మాట్లాడారు. రైతులకు రుణాలు రద్దు చేయడంతో పాటు కొత్త రుణాలు ఇవ్వాలని, అర్హులకు కొత్త తెల్ల రేషన్ కార్డులు, ఫించన్లు, ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు ఇవ్వాలని, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. వాస్తవ సాగుదారులందరికి రైతుభరోసా ఇవ్వాలన్నారు. సంబంధిత డిమాండ్‌లపై ఈనెల 22న మండల కేంద్రాల్లో, 29న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేసి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురసం ముత్యాలరావు, తోడెం దుర్గమ్మ, బండి ఆదినారాయణ, కీసరి వెంకటేష్, రాముడు, కాంతారావు, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

దమ్మపేట, జూలై 17 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి రైతువేదికలో నేడు రుణమాఫీ సంబురాలను ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్పరేన్స్ ద్వారా ప్రారంభించే ఈ కార్యక్రమాన్ని రైతువేదికలో రైతులు వీక్షించేలా చర్యలు చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి అభ్యుదయ రైతులు, బ్యాంక్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరు కావాలని వ్యవసాయ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు

అశ్వారావుపేట రూరల్, జూలై 17 ప్రభాతవార్త:



తొలి ఏకాదశి పర్వదినాన్ని బుధవారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా భక్తులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. హిందు సాంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్య గల తొలి ఏకాదశి పండుగ ఆషాడ శుద్ధ ఏకాదశి నేపథ్యంలో పట్టనంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, భక్తాంజనేయ స్వామి దేవాలయం, విఘ్నేశ్వర ఆలయం, శివాలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. గృహ సముదాయాల్లో ప్రతే ్యక పూజలు చేసిన మహిళలు పేలాల పిండిని ప్రత్యేక ప్రసాదంగా చేసి నైవేద్యాలు సమర్పించారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*-ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రప్రకాష్-నేడు రొట్టెమాకురేవు రైతు వేదిక వద్ద సంబురాలు*



***కారేపలి, జూలై 17, ప్రభాతవార్త :***
ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో బుధవారం మాట్లాడుతూ.... గురువారం మండల పరిధిలోని రొట్టేమాకురేవు రైతు వేదిక వద్ద రుణమాఫీ సబురాలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రైతులు ప్రజా ప్రతినిధులు హాజరు కావల్సిందిగా కోరారు. తెలంగాణ రాస్ట్రంలో రైతులకు అసలైన పండుగ సమయం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 11.50మంది రైతులకు రూ. 6,800ల కోట్లు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రైతులపై మన ప్రజా ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్‌కు ఇదో గొప్ప ఉదాహరణని కాంగ్రెస్ అంటేనే రైతులు, రైతులంటే కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం కొలువుదీరిన అతికొద్ది రోజుల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి మన రాఊష రైతులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మే 6, 2022 వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ అమలు చేయడం మన దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరకు కేంద్ర ప్రభుత్వం కూడా చేయని గొప్ప సాహసం అన్నారు. బీఆర్ఎస్ పరిపాలించిన దశాబ్ద కాలంలో శతాబ్దపు దోపిడి జరిగింది. ఆర్దిక వ్యవస్థ చిన్నా బిన్నం అయిపోయింది. ఆర్దిక ఇబ్బందులను పంటి బిగువున ఓర్చుకొని రైతులకు ఇచ్చే సొమ్ము మనకు భారం కాదు... ఎంత బరువైన భరిద్దామని మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర క్యాబినెట్ రైతులను రుణ విముక్తులను చేయటానికి నిశ్చయించిందన్నారు. దాదాపు రూ. 47లక్షల మంది రైతులకు మేలు చేసే రుణమాఫీకి, కట్ ఆఫ్ డెట్ డిసెంబర్12, 2018 నుంచి డిసెంబర్ 9, 2023 వరకూ ఈ 5ఏళ్ళలో రైతులు తీసుకున్న రూ. 2లక్షలు రుణాలు మాఫీ అవుతాయన్నారు. రుణమాఫీ మొత్తానికి రూ. 31వేల కోట్ల నిధులు అవసరం. కేసీఆర్ ప్రభుత్వ దోపిడీ నుంచి తేరుకొని రాష్ట్ర ఆర్దిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రత్యామ్నాయ ఆధాయ మార్గాలు అన్వేషిస్తూ ప్రభుత్వం ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

# ఆలయాల్లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

## భక్తిశ్రద్ధలతో భక్తుల పూజలు








***వైరా,జులై17,ప్రభాతవార్త:***
వైరాలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో వరసిద్ధి వినాయక మందిరం శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో సాయిబాబా మందిరంలో మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శివాలయాల్లో ఆషాడ మాస శుక్లపక్షంలో పౌర్ణమి ముందు వచ్చిన తొలి ఏకాదశి పండుగను భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రంలో ఉన్న ఆరు దేవాలయాల్లో ఏకాదశి పురస్కరించుకొని అభిషేకాలు పూజలు నిర్వహించారు. వరసిద్ధి వినాయక మందిరంలో బుధవారం స్వామి వారికి పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. తొలి ఏకాదశి రోజున భక్తులు తెల్లవారుజామున లేచి తలస్నానం చేసి పూజా మందిరం అలంకరించి మహావిష్ణువు లక్ష్మీదేవిని పూజించారు. ఆలయాల్లో మందిరాల్లో పేలాలు పండిని ప్రసాదంగా భక్తులకు అందించారు. వినాయక మందిరంలో శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా మందిరంలో బాబా వారికి తులసి దళార్చన గోపూజ ఏకాదశి విశిష్ట సేవలతో సకల దేవతల అర్చన నిర్వహించారు. వరసిద్ధి వినాయక మందిరం ఏకాదశి అభిషేకాల పూజా కార్యక్రమాల్లో వినాయక మందిరం ఏకాదశి అభిషేకాల పూజా కార్యక్రమాల్లో వినాయక మందిరం చైర్మన్ వెంపటి రంగారావు రాజేశ్వరి దంపతులు కోశాధికారి రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు , చంద్రశేఖర్‌రెడ్డి, రాజేశ్వరి దంపతులు కట్ల రంగారావు, పావని దంపతులు, మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు, కొదుమూరి రవి, భాగ్యలక్ష్మి దంపతులు, రంగా సింహాద్రి, ఝాన్సి దంపతులు, శేషకుమారి, నూకల అన్నపూర్ణ, రాయల లలిత, రాయల రోజా, గజ్జల మణెమ్మ, గుంటి రవి, పద్మ, వై.శ్రీదేవి, కట్ల సంతోష్, నాగుబండి రామారావు, పోలావేణు, వై.బుచ్చిరామారావు తదితరులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు బాధ్యతల స్వీకారం





***వైరా,జులై17,ప్రభాతవార్త:***
వైరాకు చెందిన సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకుడు నాయుడు సత్యనారాయణ హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయనచాంబర్‌లో పదవీ బాధ్యలు చేపట్టారు. నాయుడు సత్యనారాయణ పదవి బాధ్యతల మహోత్సవ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాఆస్‌నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాంగ్రేస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా ఉంటూ పార్టీకి సేవలు అందించిన నాయుడు సత్యనారాయణకు పదవి లభించడం హర్షనీయమని తెలిపారు. నిజమైన కార్యకర్తలకు ఎల్లప్పుడూ కాంగ్రేస్ పార్టీ గుర్తుంచుకుంటుందని, తద్వారా పదవి లభించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారని, పదవీ బాధ్యతలు స్వీకరించిన నాయుడుసత్యనారాయణను పార్టీ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా సహకార సంఘం అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, వైరా, కొణిజర్ల, ఏన్కూరు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, వైరా పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర కిసాన్ ఖేత్ మజ్దూర్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, మాజీ సర్పంచ్ బొర్రా పద్మావతి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొర్రా ఉమాదేవి, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కొప్పురావూరి శబరి,పమ్మి అశోక్, రాంపూడి రోశయ్య, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, మాదినేని లక్ష్మణరావు, పోలూరి సైదులు, కన్నెగంటి నగేష్, కట్టా కృష్ణార్జున్‌రావు, ఆత్మకూరు శేషగిరిరావు, తాతా ధర్మారావు, వనమా వేణుగోపాలరావు, ఊరుకొండ వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## తమ భూమి తమకు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



***కారేపల్లి, జూలై 17, ప్రభాతవార్త :***
కారేపల్లి మండలం కమలాపురం రెవిన్యూ పరిధిలోని అసైన్డ్ భూమి 147 నెంబరులో గల తమ భూమిని వేరే వారు ఆక్రమించుకున్నారని, తమ భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ పాత కమలాపురం సర్పంచ్ గుగులోత్ పద్మ, మంగ్యానాయక్‌ల అధ్వర్యంలో కమలాపురానికి చెందిన పలువురు రైతులు వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రస్తుతం వేరే వారు ఆక్రమించుకున్న ఆ భూమిలో తమకు ఎప్పుడో పట్టాలు ఇచ్చారని అయితే కొందరు ఆ భూమిని ఆక్రమించుకొని తమను భూమి వద్దకు రానీయడం లేదని వాపోయారు. తమ భూమిని తమకు ఇప్పించాలని ఎమ్మెల్యేను తాము కోరామని, ఎమ్మెల్యే స్పందించి తమకు తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సపావటన రమేష్, గుగులోత్ నాజి, భూక్యా జీవన్, గుగులోత్ ప్రసాద్, గుగులోత్ తిరుపతి, బానోత్ అమ్మి, సపావట్ ద్వాలి,వంశీ పాల్గొన్నారు.

## టేకులతండాలో ఘనంగా పీర్ల పండుగ



***కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:***
టేకులతండా గ్రామంలో గత 151సంవత్సరాలుగా పూర్వీకుల నుండి వంశపారపర్యంగా పీర్ల ఎ ం డ ం గ న ం జరుపుకుంటున్నారు.గ్రామంలో అందరూ (100)శాతం లంబాడీలు గత 450సంవత్సరాలకు పైబడి స్దిర నివాసం ఏర్పరచుకొని వ్యవసాయం,రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.గత 151సంవత్సరాలు క్రితం ప్రక్క మండలం నుండి కొన్ని పీరీలు ఈ గ్రామాలకు తరలివచ్చాయి.వాటిని అదృష్టంగా భావించి ఆనాటి నుండి క్రమం తప్పకుండా అత్యంత పవిత్రతో భక్తిశ్రద్దలతో బంధువులందరినీ ఆహ్వానించుకొని ఇండ్లు,పశువులను అలంకరించుకొని, కొత్త వస్త్రాలు, తినుబండారాలతో 11రోజులు పండుగ జరుపుకుంటారు.ఈ 11రోజులలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క పవిత్రతను చాటుతు రాత్రి, పగళ్ళు వేషధారణ కోలాటం, ప్రత్యేక నృత్యాలతో సందడిగా జరుపుకుంటారు.పీరీలను వీరు అలంకరించే విధానం ఎంతో ఆకర్షణీయంగా అందంగా ఉంటుంది.11వ రోజు చివరి రోజు గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రతి ఇంటిని పవిత్రతో దీవిస్తారు.భక్తులు తమ మొక్కులను చెల్లించుకుంటారు.పీరీల పేర్లు రదా హుస్సేన్, లాల్ సాహెబ్, హిమాం ఖాసీం, మల్బారు సాహెబ్, హుస్సేన్.బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో నిర్వహించినపీర్ల పండుగలో వెంకట్రామ్, జేత్యా, దూప్‌సింగ్,సపవట్ కిషన్,భద్రాజీ, నాను,వెంకిటియా,రాంబాబు,ప్రసాద్,వెంకటేష్,మంగీలాల్,అమ్రు,బాలాజీ, రమేష్,కిషన్,నాకు,గ్రామస్తులు, యువకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.మొక్కులు కూడా చెల్లించుకున్నారు.

# నేడు రైతు వేదికలో సంబరాలకు తరలి రండి

**- నేటి నుండి రైతులకు లక్ష రూపాయాల రుణ మాఫీ అమలు -సత్తుపల్లిలో నేడు రైతులతో భారీ ర్యాలీ : ఎమ్మెల్యే**

*సత్తుపల్లి, జూలై 17, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాన్‌ఫెస్టో అమలులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేటి నుండి

రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీలో భాగంగా నేటి నుండి లక్షరూపాయలు అమలుకు శ్రీకారం చుట్టనున్నారని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ బుధవారం పత్రికలకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్లో రైతు రుణమాఫీని ఆగస్టు 15 లోగా అమలు చేస్తానన్న మాట ప్రకారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా గురువారం

రూ. లక్ష రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసి సా4. గంటలకు వీడియో కాన్ఫెరెన్స్‌ల ద్వారా రైతులకు సందేశమివ్వనున్నట్లు ఆమె తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చిన రుణ మాఫీ విది విధానాలను వీడియో



కాన్ఫెరెన్స్ ద్వారా మాట్లాడుతున్న సందర్భంగా సత్తుపల్లి మండలంలోని కొత్తూరు రైతు వేధిక వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ రైతు వేధిక వద్దకు రైతులు, అధికారులు హాజరవ్వడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టకున్నందుకుగాను రైతు వేధిక వద్ద నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున తరలి రావడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకోవడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్‌నగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నుండి ట్రాక్టర్‌ల ద్వారా, వాహనాల ద్వారా రైతులు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించతలపెట్టిన కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయాంనద్‌లు కోరుతున్నారు. హనుమాన్ నగర్ నుండి సాయంత్రం ప్రధాన వీధుల గుండా రింగ్ సెంటర్ మీదుగా కొత్తూరు రైతు వేధిక వద్దకు చేరుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి రైతులు సంబరాలు జరుపుకునే విధంగా చేసిన ఏర్పాటుకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కోరుతున్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మట్టా రాఘవులు కుటుంబాన్ని పరామర్శించిన దయానంద్



*కల్లూరు, జులై 17, ప్రభాతవార్త*

ఇటీవల మృతిచెందిన మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన మట్టా రాఘవులు కుటుంబాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ పుట్టిన రోజు వేడుకలు



*కల్లూరు, జులై 17, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం కల్లూరు మెయిన్ సెంటర్‌లో బేకరీ యందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాగం ప్రభాకర్ చౌదరి, బీసీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆళ్ళకుంట నరసింహారావు, పాపాబత్తిని నగేష్, ఎనుముల రాము, ఎస్‌కె. ఉస్మాన్, ఎస్‌కె. మైబు, కుసునూరి బాల నాగేశ్వరరావు, మట్టా రామకృష్ణ, నల్లగట్ల పుల్లయ్య, బొల్లెపోగు రవి, పొన్నూరు వెంకటేశ్వరరావు, విజయరావు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కల్లూరులో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

*కల్లూరు, జులై 17, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పలు గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుఝాము నుంచే తలస్నానాలు ఆచరించి, దేవాయాలలో విష్ణువు, లక్ష్మీదేవి దేవతలను పూజిస్తూ విష్ణ సహస్ర నామ పారాయణం చేశారు. రోజంతా ఉపవాసం ఉండి దేవాలయం నందు పేదలకు వస్త్రదానం, దాన ధర్మాలు చేశారు. పుల్లయ్య బంజర, పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, వెన్నవల్లి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల, రఘునాథబంజర, పేరువంచ, బత్తులపల్లి దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అర్చకులు,

## మంత్రులను కలిసిన మువ్వా

*సత్తుపల్లి,జూలై 17, ప్రభాతవార్త:*



సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు, మాజీ డిసిసిబి ఖమ్మం చైర్మన్ మువ్వా విజయ్‌బాబుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పధవి ఇవ్వడం జరిగింది. జిల్లాలో ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషిన వ్యక్తుల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన కష్టానికి ఫలితంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మువ్వా విజయ్‌బాబుకు పధవిని కట్టబెట్టారు. ఈ నెల 21న మువ్వా విజయ్‌బాబు చైర్మన్ పధవీ బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా ఆ కార్యక్రమానికి రావాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను హైదరాబాదులో బుధవారం మర్యాధపూర్వకంగా కలిసి మువ్వా విజయ్‌బాబు ఆహ్వానించారు.

## పీఆర్ ఎఈ అశోక్ బదిలి

*తల్లాడ, జులై 17, ప్రభాతవార్త*



గత పదమూడు సంవత్సరాల నుండి తల్లాడ మండల పరిషత్ కార్యాలయం పంచాయితీ రాజ్ ఎఈగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న యం. అశోక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, క్వాలిటి కంట్రోల్ విభాగానికి బదిలీ అయ్యారు. ఎం. అశోక్ పంచాయితీ రాజ్ విభాగంలో సమర్ధవంతమైన అధికారిగా పనిచేయడంతో పాటు నిజాయితీగా పనిచేశారనడంలో సందేహం లేదు. సౌమ్యుడిగా పేరున్న అశోక్ పంచాయితీ రాజ్ ఎఈగా నిజాయితీగా పనిచేశారని చెప్పవచ్చు.

## రాష్ట్ర చేనేత హస్తకళల చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల రాష్ట్రంలో నియమించిన కార్పొరేషన్ పధవులల్లో భాగంగా రాష్ట్ర చేనేత హస్తకళల కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యంను నియ మించడంతో బుధవారం పధవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. హైదాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నూతన కార్పొరేషన్ పధవీ బాధ్యతలు స్వీకరించిననాయుడు సత్యంను సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రముఖ వ్యాపార వేత్త చింతలపాటి సత్యనారాయణతోపాటు పలువురు కలిశారు.

## నేడు మొహరం ముగింపు వేడుకలు



*తల్లాడ, జులై 17, ప్రభాతవార్త*

గత పది రోజుల నుండి పీర్ల సావిడి వద్ద నిర్వహిస్తున్న మొహరం వేడుకలు నేటితో ముగియనున్నట్లు పీర్ల ముజావర్ షేక్ ఈసుబ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వహించిన వేడుకలలో తల్లాడ ఎస్సై బి. కొండలరావు హాజరై ముస్లిం సోదరులకు మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఎస్సైను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్



మహరాజ్, బడేమియా, నన్నేసా, బారేల్లి, బాబు, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో...

మొహరం సందర్భంగా ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులతో పీరీలను నారాయణపురం నుండి తల్లాడ పురవీధుల గుండా బస్టాండ్ మీదుగా నారాయణపురంకు నృత్యాలు చేసుకుంటూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలోకమిటి చైర్మన్ షేక్‌కమల్‌సాహెబ్, జాన్, వలీ పాల్గొన్నారు.

## నాయుడుని సన్మానించిన నాగన్న

*తల్లాడ, జులై 17, ప్రభాతవార్త*



హస్తకళ సంస్థ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేసిన సందంర్భంగా తల్లాడ మండల నాయకులు హైద్రాబాద్ వెళ్ళి ఘనంగా సన్మానించారు. నాటి మద్యం వ్యాపారి అయిన నాయుడు సత్యనారాయణను అప్పటి మద్యం వ్యాపారి వేమిశెట్టి నాగన్న సన్మానించి, అలింగనం చేసుకున్నారు. సన్మానించిన వారిలో ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కేతేపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలి....

కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:



బంజారా ప్రజలందరూ ఒకేసారి ఒకే వారంలో ఒకే రోజు తీజ్ పండుగను జరుపుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుఅజ్మీర సుశీలభాయ్ ఉమ్మడి తెలుగు రాష్ట్ర లంబాడీలను కోరారు. బుధవారం కామేపల్లిలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగిస్తూ ఆగస్టు 2వ,తేదీ శ్రావణమాసం నుండి 11వ తేదీ ఆదివారం వరకు తీజ్ నిమజ్జనం జరుపుకోవాలని అన్నారు. తీజ్ పండుగ ప్రత్యేకత ప్రతి ఏటా ఆగస్టులో జరిగే తీజ్ సంబురాలు అంబరాన్ని అంటినట్టు ముఖ్యంగా పెళ్ళికాని యువతులు తమకు మంచి వరుడు కావాలని 3రోజులు గోధుములు, శనగలు,మొలకలను పూజ చేయడం ఈ పండుగ ప్రత్యేకత. తీజ్ అంటే గోదుమనారు అనే విధంగా శ్రావణమాసం ఉరుములు మెరుపులతో వర్షాలు కురిసిన సమయంలో ఆకాశం నుంచి కిందికి వచ్చే ఎర్రని వర్ణం కలిగిన ఆరుద్ర పురుగులను కూడా తీజ్ అంటారు. అంతటి అందమైన పురుగు దేవుడు మనకోసం కిందికి పంపిస్తాడని ఈ పురుగు కనిపించనప్పుడు కన్నెపిల్లల మనస్సులో కోరుకునేది ఫలిస్తుందని గిరిజనులు నమ్మకంఅన్నారు. 9రోజులు గోధుములు, శనగలు మొలకలతో పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. అలాగే 9రోజులు గ్రామంలో ఉన్న పెద్దలు కోలాటాలు, పాటలు పాడుతూ రౌండ్‌గా నృత్యం చేస్తూ ప్రతిరోజు పండుగలా చేయడం గిరిజనుల ప్రత్యేకత. పెళ్ళికాని యువతులు ఎదురు తట్టలలో పుట్టమట్టి తెచ్చి అందులో గోధుమ, శనగ గింజలతో విత్తుతారు. 9రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం మొలకలకు నీరు పోస్తూ ఉయ్యాలలో ఊగి పూజలు చేస్తారు.(వారితో గ్రామ పెద్ద మహిళలు పాటలు, నృత్యాలు చేస్తూ సహకరిస్తారు). 8వ రోజు మట్టితో బంజరాల ఆరాధ్య దైవాలను ప్రతిరూపాలను తయారుచేస్తారు. అబ్బాయిని డో్క్రా అని, అమ్మాయిని డో్క్రిలు, (ఆ రోజు అమ్మాయిలకు వర్స కాని అబ్బాయిలు డో్క్రా డో్క్రాలను దాచిపెట్టుకొని అమ్మాయిలతో ఆటపట్టిస్తారు. తర్వాత అమ్మాయిలకు అందజేస్తారు)గిరిజన సాంప్రదాయం ప్రకారం పెళ్ళి చేస్తారు. ఆడపిల్లలు వధువుగ, మగ పిల్లలు వరుడుగా ఊహించుకుంటూ ఈ తంతులో పాల్గొంటారు. చివరిరోజు గ్రామ పెద్దలు ముత్తైదుల ఆశీర్వాదాలతో డప్పులతో అందరూ తీజ్ బుట్టలను సాంప్రదాయ బద్దాంగా నృత్యాలు, ఆటలతో అలరిస్తారని తెలిపారు. నిమజ్జనం జరిపి చివరి రోజు వేడుకలను కన్నుల పండుగగా జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కేగో జోకోనో వాతేనా అర్దలాన్ ఏక్ వాత్ ఏక్ సాత్, సాములో సమలావ్, సీకో సికావ్, బంజరా సోదరులను గుర్తు తెచ్చుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్ తెలిపారు.

# కామేపల్లి నూతన ఎస్సైను కలిసిన మండల కాంగ్రెస్ కమిటీ



కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త :

నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.సాయికుమార్‌ను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, గ్రామ శాఖల అధ్యక్ష,కార్యదర్శులు, కార్యకర్తలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్‌కు పుష్పగుచ్ఛంఅందించి శాలువా కప్పి సత్కరించారు. మండలంలో ఉన్న పలు సమస్యలను ఎస్సై సాయికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లా మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బాలు నాయక్, బానోత్ రాందాస్ నాయక్, బానోత్ నర్సింహానాయక్, ధనియాకుల హన్మంతరావు, సుంకిరెడ్డి దామోదర్‌రెడ్డి,దొడ్ల వేణు, బోడ రాజేష్, బాలు నాయక్, రామ్‌జీ నాయక్, జన్నారపు లింగయ్య, మాలోత్ రామచందర్, లక్ష్మీనారాయణ, ఇట్టా శ్రీనివాస్, విజయ, మేకల లక్ష్మీనారాయణ, ఎంఎస్ఎస్, జి.గబ్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కామేపల్లి సొసైటీ చైర్మన్ ఎన్నిక

కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుని ఎన్నికను గురువారం నిర్వహించనున్నట్లు సీఈవో గాదె నాగయ్య బుధవారం తెలిపారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఉదయం 9గంటల నుండి ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ పత్రాల స్వీకరణ,పరిశీలన, ఉపసంహరణ, ఎన్నిక, ఓట్ల లెక్కింపు,ఎన్నిక ఫలితం వివరాలు కొనసాగుతాయని తెలిపారు. కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ ఎన్నిక కార్యక్రమంలో ఓటు హక్కు కలిగిన సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు. ఎన్నిక నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు వెల్లడించారు.

# అయోధ్య బాలరాముని దర్శించుకున్న కామేపల్లి వాసులు



కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:

కామేపల్లి గ్రామానికి చెందిన సుమారు 100మందికి పైగా భక్తులు అయోధ్యలోని బాలరాముని బుధవారం దర్శించుకుని తిరుగు ప్రయాణమై య్యారు. ఈ నెల 12న సుమారు 100మంది భక్తులు అయోధ్య వారణాసి కాశీ తదితర క్షేత్రాలను దర్శించునేందుకు బయలుదేరి వెళ్ళారు. విజయవంతంగా బాలరాముని కాశీలోని శివాలయాన్ని దర్శించుకుని తిరుగు ప్రయాణమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పుణ్యక్షేత్రాలు దర్శనంతో తమకు ఎంతో అధ్యాత్మిక చింతన ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామా వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు,కన్నమాల వెంకటేశ్వర్లు, చెన్నయ్య, మంచాల వెంకన్న, మేదర వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రాజు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెన్యూవల్ చేస్తే రుణమాఫీ వర్తించదనే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు....

కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:

కామేపల్లి గ్రామీణ బ్యాంకులో క్రాప్ లోన్, రుణమాఫీ పొందుటకు మార్గదర్శకాలను ఆ బ్యాంకు బుధవారం వెల్లడించింది. బ్యాకుల్లో ఖాతా డిసెంబర్ 12, 2018 నుండి డిసెంబర్ 9, 2023 మధ్యలో ఖచ్చితంగా కొత్తది లేదా రెన్యువల్ అయివుండాలని, బ్యాంకు సీబీస్‌లో మొండి ఖాతాదారులు రుణమాఫీ అర్హత కోసం వెంటనే రెన్యువల్ చేసుకొని యాక్టీవ్ చేసుకోవాలని కోరారు. ఒకే కుటుంబంలో 2మొండి బకాయిలు ఉంటే ముందుగా మహిళల ఖాతాలను రెన్యువల్ చేసుకోవాలని ,డిసెంబర్ 12, 2018కి ముందు ఉన్న ఖాతాదారులు తక్షణమే రెన్యువల్ చేసుకోవడం తప్పనిసరి అన్నారు. వడ్డీ కట్టి రెన్యువల్ లేదా వన్ టైం సెటిల్‌మెంట్ తప్పనిసరి అన్నారు. ముఖ్యంగా రెన్యువల్ చేస్తే రుణమాఫీ వర్తించదనే తప్పుడు ప్రచారాన్ని నమ్మకండి... చేయకండి అన్నారు. పూర్తి వివరాలు కోసం కామేపల్లి ఏపీజీవీబీ బ్యాంకును సంప్రదించాలనిరైతులను బ్యాంక్ అధికారులు కోరారు.

# కామేపల్లిలో ఘనంగా మొహరం వేడుకలు



కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:

కామేపల్లిలో ఘనంగా మొహరం వేడుకలను బుధవారం జరుపుకున్నారు. త్యాగాలకు ప్రతీకగా వేడుకలను గిరిజనులు, ముస్లీం సోదరులు సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్దలతో కోలాహాలంగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని గ్రామ పురవీధుల్లో పీర్లను మేళతాళాలతో ఊరేగించారు. పీర్లకు పూజలు నిర్వహించి మొక్కలు కూడా చెల్లించుకున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అజ్మీర రాందాసునాయక్, భూక్యా శ్రీరాములు, కిషన్, రమణ, రవీందర్, హుస్సేన్,చిన్న,భూక్యా రమేష్,మాలోత్ రాంచందర్,గుగులోత్ గబ్రు నాయక్,బి.హేమ్లా,భీమా పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# నూతన చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం స్థలం పరిశీలన



నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త:

రామచంద్రాపురం–పైనంపల్లి గ్రామల మద్యన గల పాలేరు వాగు పైన నూతన చెక్‌డ్యామ్ నిర్మాణం చేసే విషయమై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకరరెడ్డి బుధవారం ఆయా గ్రామాలను సందర్శించారు. నూతన చెక్‌డ్యామ్ నిర్మించేందుకు సంభందిత ఇరిగేషన్ అధికారులతో కల్సి ఆయన స్థలాలను పరిశీలించారు. అలాగే, రామచంద్రాపురం గ్రామం వద్ద గల పాలేరు వాగు పైన ఉన్న చెక్‌డ్యామ్ ఎత్తు పెంచే అంశాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, మామిడి వెంకన్న, కొడాలి గోవిందరావు, కట్టెకోల నాగార్జున, ఇరిగేషన్ డిఈ మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఛాంపియన్ పోటీలలో వినయ్‌కు రజక పతకం లభ్యం

నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త:



మెదక్ జిల్లాలో ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగిన తెలంగాణ అండర్ 15 రాష్ట్ర ఛాంపియన్‌షిప్ బాలుర బ్యాడ్మింటన్ పోటీలలో అబ్బూరి వినయ్ రజత పతకంను సాధించాడు. అండర్ 15జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలకులకు అబ్బూరి వినయ్ ఎంపికైనాడు. తెలంగాణ రాష్ట్ర జట్టుకు వినయ్ ప్రాతినిధ్యం వహించడానికి చేస్తున్న ప్రదర్శన పట్ల కోచ్‌లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ లోని షాలినీసురేష్ బ్యాడ్మింటన్ అకాడమిలో చీఫ్ కోచ్ చింతా సురేష్, హెడ్‌కోచ్ షాలినీసురేష్ ఆధ్వర్యంలో అబ్బూరి వినయ్ శిక్షణ పొందుతున్నాడు. అబ్బూరి వినయ్ తల్లిగారైన మామిడి అలివేలు బోదులబండ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల నందు పిఇటిగా విధులు నిర్వహిస్తున్నారు.

# రుణమాఫీ సంబరాలను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో అరుణకుమారి మాట్లాడుతూ 18వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రుణమాఫీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని ఆమె చెప్పారు. నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ కార్యక్రమాన్ని వీక్షించవచ్చునని చెప్పారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరపనున్నట్లు ఆమె చెప్పారు. ఈ సంబరాలలో రైతులు, బ్యాంక్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆమె చెప్పారు. అధిక సంఖ్యలో రైతులు రుణమాఫీ సంబరాలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# పేట రాజకీయాల్లో పెనుమార్పులు

**టిడిపిలోకి మాజీ ఎంఎల్ఎ**
**బిఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులతో సమాలోచనలు**
**నాలుగేళ్ల ముందునుంచే పర్యటనలు**
**కాంగ్రెస్ హామీలపై పోరుకు ప్రణాళికలు**
**వేగంగా మారుతున్న సమీకరణలు**




**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

మాజీ సీనియర్ ఎంఎల్ఎ ఒకరు తెలుగుదేశంలో చేరేందుకు సర్వం సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు ఉప్పందించాయి. ఈమేరకు అమరావతిలో ఎపి సిఎం చంద్రబాబు స్థాయిలో పావులు కదులుతున్నాయట. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామాన్నీ ఇప్పటినుంచే సందర్శిస్తూ.,కుటుంబం యూనిట్‌గా తీసుకుని వారి సమస్యలపై ఒక నివేదిక తయారుచేసి పార్టీ అగ్రజునికి పంపాలనేది వీరి వ్యూహంగా కనిపిస్తున్నది. జనసేన-బిజెపి ల సంఘటిత శక్తితో ముందుకు వెళ్తామని ఒక ప్రముఖుడు ప్రభాతవార్తకు చెప్పారు. ఆ సీనియర్ టిడిపిలో చేరుతున్నారని వార్తలు వస్తున్నాయి కదా.,ఇది ఎంతవరకూ నిజమని ప్రశ్నించినప్పుడు ఆయన ఇలా చెప్పారు. " వాస్తవమే..కేవలం వారం రోజుల్లోనే దీనిపై సంచలన ప్రకటన రాబోతున్నది " అంటూ వ్యాఖ్యానించారు. అంతేకాదు ఇంకొంచెం ముందుకు వెళ్ళి ఇంకో ఆలోచనను బయటపెట్టారు. టిడిపిలో చేరడం. ,నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటనలు ఖరారు చేసుకుని, కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై పోరాటానికి ముహూర్తం కూడా పెట్టబోతున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ళు-ప్రతీ మహిళకూ ఆర్థిక సాయం-రేషన్ కార్డులు-రైతుబంధు వంటి ప్రధాన అంశాల్లో అధికార పార్టీ ఎంతమేరకు సఫలమౌతుందో., వైఫల్యాలు ఎక్కడున్నాయో వెదికిపట్టుకుని మరీ ప్రజలమధ్యన "కూటమికి" పూర్వ వైభవాన్ని తేవాలని పెద్ద వ్యూహమే పన్నుతున్నారని స్పష్టమవుతున్నది.

### అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ పనులపై సమీక్ష

నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్ పనుల్లో పేరుకుపోతున్న జాప్యం మీద తొలి విలేకర్ల సమావేశం ఉంటుందంటున్నారు. దీన్ని కదిలించేందుకు పట్టణంలో పోరుకు కూడా వెనుకాడబోమని ఒక ప్రముఖుడు చెప్పారు. ఖమ్మం జాతీయ రహదారిలో డ్రెయన్ పనుల్లో వేగం కనిపిస్తున్నా.,ఇదే ఊపు భద్రాచలం రోడ్‌లో ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాన వీధుల్ని తవ్వేసి అలా గాలికి వదిలేయడం దురదృష్టమని, హెచ్‌పి బంకు సమీపంలో(వడ్డెరబజారుకు తిరిగే మలుపు వద్ద) మూడడుగుల లోతులో తీసిన గోతులు ప్రాణాంతకంగా తయారయిందని, చీకట్లో ఎప్పుడు ఎవరు ఆ గోతుల్లో పడి ప్రాణాలమీదకు తెచ్చుకుంటారో తెలియకుండా ఉన్నదని, కనీసం కాషన్ బోర్డులు కూడా పెట్టలేదని ఆ ప్రముఖుడు విమర్శించారు. మాజీ ఎంఎల్ఎ టిడిపి లో చేరగానే ఈ సమస్యపై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### బిఆర్ఎస్‌లో చేరినవారంతా

గత అసెంబ్లీ ఎన్నికలముందు కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన అనేకమంది ద్వితీయ శ్రేణి నాయకులు కూడా ఇదే బాటలో ప్రయాణించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయట. వీరందరినీ సమన్వయ పరచి పెద్దసంఖ్యలో ఏకకాలంలో పార్టీ మార్పుని అర్భాటంగా ప్రకటించబోతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇదే జరిగితే అధికార కాంగ్రెస్‌కి గట్టి ప్రతిపక్షం కంట్లో నలుసవడం ఖాయం.



## నేత్రపర్వంగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కోటి విష్ణువర్ధనాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోప వీతధారణ, మహా సంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు పంపిణీ చేశారు.

## నేటి నుండి డిఎస్సీ పరీక్షలు

**పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్ట పోలీస్ బందోబస్తు**

**ఖమ్మం విద్యావిభాగం, జులై 17, ప్రభాతవార్త:**

ఖమ్మం కమీషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగస్టు 5వరకు జరిగే డిఎస్సీ పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమల్లో ఉంది. ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాల్లో జులై 18వ తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 5.00గంటల వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6.00గంటల నుంచి సాయంత్రం 6.00గంటల వరకు సెక్షన్ 163 ఆంక్షలు అమల్లో ఉంటాయి. పరీక్ష కేంద్రాలకు 200మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజెలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని సిపి పేర్కొన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదే విధంగా పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మణుగూరుకు జలశోభ..!

**కనువిందుగా రథంగుట్ట జలపాతాలు**
**ఆకట్టుకుంటున్న వెన్నల వాటర్‌పాల్స్**
**తరలివస్తున్న జనం**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17 :**

మణుగూరు మండలంలోని రథంగుట్ట వద్ద జలపాతాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. పాలనురుగాలా కొండపై నుంచి ఎగసిపడుతున్నాయి. రథంగుట్టపై నుంచి జలం జాలువారుతున్న నీటి పాయలతో జలపాతం అందాలు పర్యటకులను కనువిందు చేస్తున్నాయి. ఈ అందాలు తిలకించేందుకు అనేక ప్రాంతాల నుండి పర్యాటకులు బుధవారం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రథంగుట్ట జలపాతాల ప్రాంతం అడవిలో అద్భుతంగా నయనమనోహరంగా మారింది. దీంతో మణుగూరుకు జలశోభ సంతరించుకుంది. ప్రకృతి ఒడిలో నుంచి వచ్చే జలపాతం అందాలను చూసేందుకు జనం భారీ



సంఖ్యలో తరలివచ్చి కొండపై నుంచి పడే నీళ్లలో చిన్న పెద్దా తేడా లేకుండా జలకాలాడుతూ కేరింతలు కొట్టారు. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో అర్బన్ పార్కును ఏర్పాటు పర్యాటకుల రద్దీ పెరిగింది.జలపాతాల వద్దకు వెళ్ళేందుకు రోడ్డు మార్గం అభివృద్ధి చేయడంతో పర్యటకులు తరలివస్తున్నారు.






## మా గోడు పట్టించుకోండి సార్లు ..!

**-చినుకు పడిందా ... చిత్తడే ...**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

పై చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం గోదావరి పరివాహక ప్రాంతం కాదు ... గోదావరి ముంపు ప్రాంతము కాదు... చిన్నపాటి చెరువు అసలే కాదు ... భద్రాచలం పట్టణంలోని ఇటీవల కురుస్తున్న మోస్తారు వర్షాలకు జలమయం అయిన రాజుపేట కాలనీ. దీనికి కారణం ఆ మారుమూల కాలనీలో డ్రైన్ వ్యవస్థ లేకపోవడమే. చెరువులను తలపిస్తున్న ఈ వరద నీరు ఇండ్లలోకి సైతం ప్రవేశించడంతో విషసర్పాలు, క్రిమికీటకాలు ఇండ్లలోకి వస్తున్నాయి. బాత్‌రూంలలో సైతం బురదనీటి చేరి నిండడంతో చిన్న పిల్లలతో నానా అవస్థలు పడుతున్నామని కాలనీ వాసులు మొరపెట్టుకుంటున్నారు. విషసర్పాల భయంతో, దోమల బెడదతో ప్రజలు నిద్రాహారాలు మాని



బిక్కుబిక్కుంటుమన్నారు. అదేవిధంగా రోడ్లపై ఉన్న చెత్తా చెదారం, బురద నీరు ఇండ్ల వద్దకు ప్రవేశించడంతో దుర్గంధం వెదజల్లి నానా అవస్థలు పడుతున్నారు. ఇంతటి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నా ... ఒక్క అధికారి పర్యవేక్షించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు స్పందించి మా గోడు విని కాలనీను సందర్శించి మా కష్టాలు తీర్చాల్సిందిగా అక్కడి ప్రజలు వేడుకుంటున్నారు.











